RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా


అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 4 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఏప్రిల్, 17, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# జపాన్ చేరుకున్న రేవంత్ రెడ్డి

## ఎయిర్ పోర్ట్ లో సాదరపూర్వక స్వాగతం



**నారిటా/జపాన్ :** ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్ చేరుకున్నారు. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి బయలు దేరిన బృందం ఈ రోజు మధ్యాహ్నం నారిటా ఎయిర్పోర్ట్ దిగారు. విమానాశ్రయంలో ఆయనకు సాదర పూర్వక స్వాగతం పలికారు అక్కడి అధికారులు .కాగా ఆయన పర్యటన ఈ నెల 22 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో భాగంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమాలో పర్యటించనున్నారు. ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర అధికారులు కూడా ఉన్నారు..ఇక ఈ పర్యటన లో ఒసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో పెవిలి యన్ను ప్రారంభిస్తారు. ఈ ఎక్స్పోలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక సహకారాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉ ందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సందర్భంగా రేవంత్ బృందం వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో భేటి కానుంది.. వారికి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు ప్రభుత్వ పరంగా ఇస్తున్న పలు రాయితీలను వివరించనున్నారు.. ఇక అధునాతన సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం కలిగిన దేశం కావడంతో, అక్కడి కంపెనీలతో ఒప్పందాలు తెలంగాణలో ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చు. గతంలో రేవంత్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో 31,500 కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించారు.

# కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:** కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ అంశంపై బుధవారం జరుగుతున్న విచా రణ సందర్భంగా.. "చెట్ల నరికివేతను సమర్థించుకోవద్దు" అంటూ జస్టిస్ బి. ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. ఇక మరోవైపు ప్రభుత్వ పక్షాన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. అయితే, ఈ విచారణలో.. నాశనం చేసిన వందల ఎకరాల అడవులను మీరు ఎలా పునరుద్ధరిస్తారు? అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది. పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీలకు తావులేదని స్పష్టం చేసింది. అలాగే మేము చూసిన వీడియోలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. అడవిలో నివసించే జంతువులు షెల్టర్ కోసం పరుగులు తీయగా, వీధుల్లో ఉండే కుక్కలు వాటిని కరిచాయని సమాచారం వచ్చింది అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.




## వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

### స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
### విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ, : వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధిం చేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రి కమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## ప్రతి అప్లికేషన్‌కు ఒక డెడ్‌లైన్

### భూ భారతి చట్టం మార్గదర్శకాలివే..!






## డబ్బులిస్తాం యూఎస్‌ను వీడండి..

### అక్రమ వలసదారులకు ట్రంప్ ఆఫర్

వాషింగ్టన్: రెండో సారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా వలసల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారత్ సహా పలుదేశాలకు చెందిన వందలాది మంది వలసదారులను ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు సాగనంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అక్రమ వలసదారులకు ట్రంప్ ఒక ఆఫర్ ఇచ్చారు. యూఎస్‌లో అక్రమంగా ఉంటూ స్వీయ బహిష్కరణ చేసుకోవాలనుకునే వారికి విమాన ఖర్చులతో పాటు కొంత నగదు కూడా అందిస్తామని ప్రకటించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'దేశంలో చట్టవిరుద్ధంగా ఉంటూ నేరాలకు పాల్పడుతున్న వారిపై ఇమిగ్రేషన్ అధికారులు దృష్టి సారించారు. చట్టవిరుద్ధంగా ఉంటున్న సాధారణ పౌరుల కోసం స్వీయ బహిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. అలా వెళ్లాలనుకునే వారికి మా ప్రభుత్వం అన్నివిధాల సాయం చేస్తుంది.



## రెండో రోజూ ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా..

### నిజమే గెలుస్తుందని వ్యాఖ్య..!

ఢిల్లీ,:భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణ నిమిత్తం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ భర్త.. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఈడీ కార్యాలయం వరకు వెళ్లారు. కాగా ఈ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి వాద్రా ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించింది. నోటీసులు అందిన వెంటనే ఆయన నడుచుకుంటూ ఈడీ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటలపాటు ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### -ఇద్దరు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారని పోలీసులు బుధవారం తెలిపారు. ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఒక ఎకే-47 రైఫిల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్ కొనసాగుతుందని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ చెప్పారు. కొండగావ్, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులోని కిలాం-బార్గుమ్ గ్రామాల అటవీప్రాంతంలో మంగళవారం రాత్రి భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరినప్పుడు ఈ కాల్పులు జరిగాయనిఆయన తెలిపారు. కొండగావ్‌కు చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్, రాష్ట్ర పోలీసులలోని రెండు విభాగాలైన బస్తర్ ఫైటర్స్‌కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

## క్రిప్టో నియంత్రణ చట్టం కోరుతూ పిటిషన్..

# విచారణకు సుప్రీం నో...



న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:క్రిప్టో కరెన్సీల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ విషయంలో ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది. క్రిప్టో కరెన్సీలపై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు దాఖలయ్యాయని పిటిషనర్ల తరపు న్యాయవాది పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్‌గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. క్రిప్టో కరెన్సీలను నియంత్రించడానికి ఎలాంటి చట్టాలు లేనందున , కేంద్రానికి, ఇతర సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరుతున్నారని ధర్మాసనం పేర్కొంది.




# ఉర్దూ దేశీయ భాషే

### దానిని తిరస్కరించే అధికారం లేదు
### ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉ ండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది.



## వరి ఉత్పత్తిలో.. తెలంగాణ టాప్

### 50 లక్షల టన్నుల బియ్యం మిగులు

హైదరాబాద్,ఏప్రిల్,16,తెలంగాణ పత్రిక: ఈ ఏడాది దేశంలోనే వరి ఉ త్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది ఒక రికార్డు అని ఆయన తెలిపారు. ఈ ఘనతకు రైతుల కృషి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, ప్రకృతి సహకారం, కొత్త వరి రకాలు అందుబాటులో ఉండటం కారణమని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు..

## దళిత రత్న అవార్డు గ్రహీతను సన్మానించిన కొమ్ము విజయ్ కుమార్



కొండపాక, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక):దళిత రత్న అవార్డు గ్రహీత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ను బుధవారం సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ సన్మానించారు. కొండపాక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ 24సంవత్సరాల పాటు దళిత ఉద్యమాల కోసం లింగంపల్లి శ్రీనివాస్ చేసిన కృషి మరిచిపోలేనిదన్నారు. శ్రీనివాస్ ఉద్యమ స్ఫూర్తి దళిత వర్గాలకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమాతరి బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పుట్ల యేసు, కన్వీనర్ పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, కన్వీనర్ ముత్యాలు యాదగిరి, సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, పిన్నింటి శ్రీహరి ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, లింగంపల్లి రాకేష్ ఎమ్మెస్సార్ జిల్లా కోకన్వీనర్ బొడ్డు బాలరాజు, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి,ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక):ఈ నెల 27 వ తేదీన జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ వేదిక సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు , సత్యవతి రాథోడ్ , పోచంపల్లి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , రాకేష్ రెడ్డి నన్నపునేని. నరేందర్ వారి తో పాటు ముఖ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండలంలో కేంద్రంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్,పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింహా చారి, మాజీ కోఆప్షన్ అజిమొద్దీన్, మాజీ ఉప సర్పంచ్ కోల ఉపేందర్, నాయకులు రెడ్డమైన రవీందర్, మల్లం ఐలయ్య, సుదర్శన్ చారి, తాడూరి రమేష్, బక్కని యాదయ్య నాయకులు, హమాలీ కార్మికులు, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఆరోగ్య శ్రీ పథకం:ఆంక్షా రెడ్డి

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద మెడిసిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి లు మాట్లాడుతూ లు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు వైద్య సౌకర్యాలతో పాటు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు చికిత్సలు ఉచిత కాన్పులు చేయడం జరుగుతుందన్నారు.అత్యవసర పరిస్థితులలో మాత్రమే హైదరాబాద్ కు తరలించడం జరుగుతుందని, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, నక్క రేగొండ, గాడిపల్లి శ్రీనివాస్, సమీర్, అజ్గర్, దప్పు గణేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీ కామాఖ్య పాలీ క్లినిక్ డైయాగ్నోస్టిక్ సెంటర్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి చేతుల మీదుగా శుభప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడం మాకెంతో ప్రాధాన్యం. ఈ క్లినిక్ ద్వారా సాధారణ వైద్య సేవలతో పాటు డయాగ్నోస్టిక్ పరీక్షలు కూడా తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా లభించబోతున్నాయి. ముఖ్యంగా ప్రజలు చిన్న చిన్న సమస్యలకోసమే దూరప్రాంతాలకి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ఊరిలోనే అవసరమైన వైద్య సదుపాయాలు పొందగలుగుతారు. ఈ కేంద్రం వల్ల ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుంది. ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలు అందరికీ చేరేలా చూస్తాం.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. ఈ డైయాగ్నోస్టిక్ సెంటర్ గ్రామీణ ఆరోగ్య సేవల్లో ఒక పెద్ద మైలురాయిగా నిలవనుంది. ఇందులో ల్యాబ్ టెస్టులు, బిపి, షుగర్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరికరాలు అందుబాటులో ఉంటాయి. అలాగే, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు కూడా ఈ కేంద్రం



ద్వారా నిర్వహించబడతాయి. ఇది ప్రైవేట్ రంగం సహకారంతో ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే గొప్ప ఉదాహరణ..ఈ కార్యక్రమంలో గాఎ.ఎం.సి చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పట్టణ నాయకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు..

## విద్యార్థుల స్థాయి పెంపుకుకంప్యూటర్ పరిజ్ఞానం పెంచే ఏఐ ఎఫ్ఎల్ఎన్ సద్వినియోగం చేసుకోవాలి- డీఈఓ శ్రీనివాసరెడ్డి....!

చిన్నకోడూరు, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక): విద్యలో వెనుకబడిన విద్యార్థుల స్థాయి పెంపుకు ఏఐ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ బోధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలంలోని రామంచ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ లో విద్యార్థులు చేస్తున్న ఏఐ టూల్స్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులచే తెలుగు,ఇంగ్లీష్, గణితం విషయాలపై అసెస్మెంట్లు ప్రాక్టీసులను చేయించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచి కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. బోధన సైతం సులభతరం అవుతుందని ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారానికి రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో నెట్ వర్క్ సమస్య లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి నెట్ కనెక్షన్ ఏర్పాటు



చేసుకోవాలన్నారు. యుడైస్ క్రాస్ చెక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులుమధ్యాహ్న భోజనంతోపాటు ఆవరణలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్తు యాదవరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ, అబ్దుల్లా షరీఫ్ ఉపాధ్యాయులు భాస్కర్, వై.వి.సురేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, పరిశుభ్రతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలు కావాలని దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లిలోని సమీకృత బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 105 ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో శుభ్రతలో రాజీ పడకుండా నాణ్యతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలవుతుందని, కౌడిపల్లి బాలికల వసతి గృహంలో మొన్న జరిగిన సంఘటన పై స్పందించడం జరిగిందన్నారు. అస్వస్థతకు గురైన బాలికలను వసతి గృహంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చికిత్సలు అందించడం జరిగిందని వివరించారు. , ఎవరికి ఎటువంటి అపాయం లేదని వివరించారు. ఈ సంఘటనపై కలెక్టర్ స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ప్రస్తుత సౌకర్యాలు పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయంగా మొబైల్ నెంబర్ విద్యార్థినిలకు అందించి ఎటువంటి సమస్య ఉన్న తనకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాలో ఇకముందు సంక్షేమ



పాఠశాలలు వసతిగృహాల్లో ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేటట్లు వార్డెన్లకు ఆదేశించడం జరిగిందన్నారు విద్యార్థినిలు అస్వస్థత సంఘటనపై దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందని నివేదికల ఆధారంగా బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసేవ కర్తవ్యం గా ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి , పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, అందించాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి. చిన్నారులకు పోస్ట్ కారం అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టా హారం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు జంక్ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రతి ఒక్క పాఠశాలలో జింకుమందు లేకుండా దూరంగా ఉండాలని వివిధ పోస్టా ఆహార పదార్థాలను వండించాలని ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లాలో వివిధ మండలాలలో తనిఖీచేగా ఆమె పరిశుభ్రమైన కూరగాయలు వండి వడ్డించాలని ఉన్నత పాఠశాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు విద్యార్థులకు మండి సెట్ అవుతుందని వారు చదువులో ముందుకు వస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి నంది గణపతి సుబ్రమణ్య స్వామి విగ్రహ మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవము

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 16: రాయికోడ్ మండలం యూసుఫ్ పూర్ గ్రామంలో సోమవారం నుండి చైత్ర బహుళ దశమి తేది 23-4-2025 బుధవారం వరకు శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామీజీ సంస్థాన్ మఠం బిచ్కుంద గురువు గారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించబడును పూజా కార్యక్రమ వివరాలు తేది 21-4-2025 సోమవారం రోజున ఉదయం 8:00 లకు ఆలయ ప్రవేశం అఖండ దీపారాధన గోపూజా గణపతి పూజా స్వస్తి పుణ్యహ వాచనము అంకురార్పణం ఋత్వికరణం నాంది సమారాధన పంచగవ్య ప్రాసన ప్రధాన కలశస్థాపన మంటపారాధన అగ్నిప్రతిష్ఠ మహా మంగళ హారతి సాయంత్రం 4:00 లకు విగ్రహాల ఉరేగింపు సాయంత్రం 6:00 లకు ఆవాహిత దేవత హవనం జలాధివాసం మహామంగళ హారతి తీర్థప్రసాద వితరణ తేది 22-4-2025 మంగళవారం రోజున ఉదయం 8:00లకు గణపతి పూజా మండపారాధన స్థాపిత దేవత హవనములు ధాన్యాది వాసము మంగళహారతి సాయంత్రం 6:00లకు మూలమంత్ర హవనము మహాస్నపనం ఫల పుష్ప శయ్యాదివాసము రాజోపచారములు నిద్ర కలశస్థాపన హారతి తీర్థప్రసాద వితరణ తేది 23-4-2025 బుధవారం రోజున ఉదయం6:00లకు మండపారాధన జయాదిహోమం పీఠసంస్కారం గర్తన్యాసము బీజన్యాసము దాశున్యాసము ఉదయం 7:54 లకు శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామిజీ గారి అమృత హస్తములచే యంత్ర ప్రతిష్ఠ విగ్రహ ప్రతిష్ఠ ప్రాణప్రతిష్ట కళాన్యాసము నేత్రోన్మీలనము స్వామి వారి అలంకరణ బలిహరణం దర్శనం మంగళహారతి తీర్థప్రసాద వితరణ మహాఅన్నదానం



## ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి (16 తెలంగాణ పత్రిక ప్రతినిధి) దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ హామీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం అమలు చేయడంలో సెక్రెటరీ మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాయలసీమ బుధవారం సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. వర్గీకరణలు ఉన్నా లేకున్నా ఎస్సీలు అందరూ కలిసికట్టుగా ఉండి చదువుతోపాటు విద్య వైద్యం ఆరోగ్యం అన్ని నేర్చుకుని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కష్టపడకుండా ఏదీ రాదని కష్టపడితేనే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు మరియు నిరుద్యోగ సంఘాలు యువకులు యువకులు అందరూ పాల్గొన్నారు.

## సంగారెడ్డి మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) సంగారెడ్డి జిల్లాలో మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలకు ఏర్పాటు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో 34 సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. 11 సంఘాలకు బ్యాలెట్ ద్వారా మిగిలిన 24 సంఘాలు హ్యాండ్ రైజింగ్ ద్వారా అధ్యక్షుని ఎన్నికల జరుగుతుందని పేర్కొన్నారు. మత్స్యకారులందరూ సహకార సంఘాలకు సిద్ధంగా ఉండాలని మత్స్యకారుల ఏర్పాటు సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుని అందజేసిన బి అర్ ఎస్ నాయకులు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్16( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకుఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కృషి తో మంజూరైన ?54,000/- విలువ గల చెక్కును రంజోల్ గ్రామానికి చెందిన రాము కు అందజేసిన సీనియర్ నాయకులు నామ రవికిరణ్ సత్యం ముదిరాజ్ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాయకులకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలియజేశారు

## కాకరకాయతో ఏన్నో ఆరోగ్య ప్రయోజనాలు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16: తెలంగాణ పత్రిక :ఆరోగ్యానికి మంచిదైనా ఆహారం రుచిగా లేకుంటే అస్సలు తినం. అలాంటి పదార్థల్లో కాకరకాయ ఒక్కటి. చాలా మంది కాకర పదం వింటేనే అమ్మో కాకరకాయ కూర అని పెదవి విరుస్తారు. కాకరకాయలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, బీటా కెరోటీన్, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం సమృద్ధిగా లభిస్తాయి.కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందుకే తరచూ కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. అజీర్తి కూడా దరి చేరదు. కాకరకాయలో ఉన్న చేదు కడుపులో ఉన్న నులి పురుగులు, ఇతర క్రిములను నాశనం చేస్తుంది.కాకరకాయ తరచుగా తినడం వల్ల శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కరిగి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందట. కాకరకాయలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. కాకరకాయలు తింటే ఇన్ఫెక్షన్స్ వంటివి రావు. కాకరకాయలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే ఫ్రీరాడికల్స్ వల్ల నష్టం రాదు, కణాలు ఆరోగ్యంగా మారుతాయి. కాకరకాయలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తాయి. కాకరకాయ తింటే గుండె సమస్యలు, స్ట్రోక్ వంటివి రావు. కాకరకాయలో ఉండే చేదు జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కాకరకాయలు తినడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## ఉచితాలలకు బ్రేక్ పడేనా ?

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే సంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగం లో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వు ల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందు పరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరుల కోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటి కంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎఫ్.ఎ.సి. ఎస్ వారు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు. పలువురు రైతులు, సంఘ ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ పంటను నేరుగా విక్రయించుకునే అవకాశం కలిగించబడింది. మధ్యవర్తులు లేకుండా, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతుంది. దీని వల్ల రైతులకు సమయానుకూలంగా చెల్లింపులు జరుగుతాయి. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి..ప్రతి రైతుకు తగిన మద్దతు ధర అందేలా జాగ్రత్తలు తీసుకుంటాం. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవడం సంతోషకరం. ఇది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నదాని నిదర్శనం. ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ...రైతుల కష్టం వెలకట్టలేనిది. ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం. ఈ కేంద్రం రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంది. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతాం.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ కేంద్రం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తమ ధాన్యం సురక్షితంగా, తక్కువ ఖర్చుతో విక్రయించగలిగే అవకాశం కలుగుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, యకస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, యకంత రావు, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

## - జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని.- అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూములకు పట్టా పాస్ బుక్స్ ఇవ్వండి

## - గతంలో ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా, సిపిఎం పార్టీ మద్దతు




మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక) కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామం సర్వే నంబర్ 209 లో గత 70 సంవత్సరలుగా తాతలు, తండ్రులు కబ్జాలో ఉన్న రెవెన్యూ భూమికి పట్టా పాస్ బుక్స్ కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాకు సీపీఎం పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటాలు చేసిన పోరాటాలకు అధికారులు స్పందించి 2012 సంవత్సరంలో సర్వే చేసి పట్టా పాస్ బుక్స్ ఇస్తామని హామీ ఇచ్చిన నేటివరకు ఒక్కరికి కూడా పాస్ బుక్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 70 సంవత్సరలా నుండి కబ్జాలో ఉన్న భూమికి పాస్ బుక్స్ కావాలని 2002 నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయడంతో 7 మంది పై కేసులు కూడా పెట్టారని గుర్తుచేశారు. 209 సర్వే నంబర్ లో 93.13 ఎకరాల భూమి ఉందని అందులో గ్రామానికి చెందిన 110 కుటుంబాలు వ్యవసాయం చేస్తు సంవత్సరనికి రెండు పంటలు తీస్తున్నారని గుర్తుచేశారు. అధికారులు సర్వే చేసినప్పటికే 8 టన్స్ ఫారలు, 28 బోర్లతో రైతులు వ్యవసాయం చేస్తున్నారని వారు తెలిపారు. 2012 సంవత్సరలో రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కలిసి సర్వే నిర్వహించి పట్టా సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పిన నేటివరకు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. సర్వే అనంతరం 24 మంది పేర్లు మాత్రమే నిర్ణయిస్తూ మండల రెవెన్యూ అధికారులు తెలిపిన అందులో 4 మంది కబ్జాలో లేకున్నా ప్రతిపదించడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందాన్నారు. ఇప్పటికైనా రైతులు కాస్తులో, కబ్జాలో ఉన్న భూములకు పట్టా పాస్ బుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ నిజమైన రెవెన్యూ భూమి ఐతే తప్పకుండ ప్రభుత్వం చెప్తున్నట్లు మీకు పాస్ బుకులు వచ్చేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. భూ భారతి ఈ మధ్యలోనే వచ్చిందని 2,3 నెలలు తర్వాత కచ్చితంగా సర్వే చేసి అర్హులకు పాస్ బుక్స్ వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏసు, స్వామి, దుర్గయ్య, దాసు, మధు, పోచయ్య, అనసూజా, సంతోష, కమలమ్మ, నిర్మల, పోచమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీ గద్దెలను కూల్చి వేస్తే, మీ గద్దె పగలడం తథ్యం రాజ్యాంగం ఇచ్చిన మా హక్కును త్యజించే హక్కు ఎవరికీ లేదు

## :మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డి..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,16 (తెలంగాణ పత్రిక): మా పార్టీ జెండా గద్దెలను కూల్చితే,మీ గద్దె పగలడం తథ్యం అని హెచ్చరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడు, 11 వ వార్డు వేశాలపల్లి,భాస్కర్ గడ్డ, పెద్దకుంటపల్లి తండా ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్ని బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రతి వార్డులో గులాబీ జెండా ఎగురవేసి ప్రతి ఒక్కరూ సభ స్థలికి చేరుకొని మన పార్టీ అధినాయకుడు చెప్పే సందేశాన్ని విని ప్రజలందరికి అర్థం అయ్యేలా ప్రచారం నిర్వహించాలని, ఈ సభ దేశ రాజకీయాన్ని శాసిస్తుందని తెలిపారు. లిఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... ప్రజా స్వామ్యం పార్టీలకు సంబంధించి ప్రచారం చేసే హక్కును ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజ్యాంగం ఇచ్చిన మా హక్కును త్యజించే హక్కు ఎవరికి లేదు. మా పార్టీ గద్దెలను కూల్చి శునకానందం పొందే మా శత్రువులకు హెచ్చరిస్తున్నం. మన ఉన్న కేసీఆర్ గారి పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఒక్క చరిత్ర ఉంది. తెలంగాణ తెచ్చి, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం చేసిన చరిత్ర మనకి ఉంది. కానీ ఇప్పుడు ప్రజలను మోసం చేసిన చరిత్ర, తిట్ల పురాణం, మాట తప్పి ఓట్లేసే చరిత్ర ఉంది. కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి పార్టీని బలహీనపరిస్తే రాజ్యమేలుతం అనే భ్రమలో ఉన్నారు. జంగేడు సెంటర్ లో నిలబడి ధైర్యంగా మేము జంగేడు అభివృద్ధి చేసినం అని సగర్వంగా చెప్పగలం. కానీ మీరు ఏమీ చేశారో చెప్పే ధైర్యం లేక మా పార్టీ గద్దెలను కూల్చివేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తప్పక తిరిగి ఇస్తామని హెచ్చరించారు.



# దళిత రత్న అవార్డు అందుకున్న రాష్ట్రప్రచాకార్యదర్శిఆకులపెంటయ్య



తెలంగాణ పత్రిక /కొల్చారం/ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు దళిత జర్నలిస్టు ఆకులపెంటయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన ఆకులపెంటయ్య కు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డుగ్రహీత ఆకులపెంటయ్య మాట్లాడుతూ... దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో ఆయన ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నారగోని స్వప్న -మురళీ గౌడ్ జన్మదిన వేడుకలు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ ,16 (తెలంగాణ పత్రిక): కొండా దంపతుల వీరాభిమాని..వరంగల్ నగర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య ఆమె ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్, చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నారగోని స్వప్న-మురళీ గౌడ్ అభిమానుల2ి ఈ సందర్భంగా మాట్లాడారు. కొండా దంపతుల అభిమానులుగా రాజకీయ అరంగేట్రం చేసిన నారగోని స్వప్న-మురళీ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారన్నారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొండా సురేఖ గెలుపులో తనదైన రీతిలో క్రియాశీలకంగా పనిచేసి..కొండా దంపతుల మనసును గెలుచుకున్నారని కొనియాడారు. ఆమె పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన కొండా దంపతులు ఆమెకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నామని, అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సర్వరం పెద్దవాగులో పడి వ్యక్తి మృతి



గరిడేపల్లి, ఏప్రిల్ 15,(తెలంగాణ పత్రిక ): మండల పరిధిలోని సర్వారం శివారులో సర్వరం పెద్ద వాగులో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి పడి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన భీమిశెట్టి నాగయ్య (55)కమలమ్మ. నాగయ్య కొన్ని సంవత్సరాలుగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. నాగయ్య మంగళవారం తన పొలం వాగుకు దగ్గరలో ఉండడం తో వెళ్లి అక్కడ కొంత దూరంలో ఉన్న వాగు లో స్నానం చేసేందుకు వెళ్లగా అదే సమయంలో ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగి చనిపోయినట్లు తెలిపారు.నాగయ్య గారికి ఇద్దరూ కుమారులు ఉన్నారు పెద్దకుమారుడు భీమిశెట్టి నరేందర్ చిన్నకుమారుడు భీమిశెట్టి ఉపేందర్. ఈ మేరకు కేసు మండల పరిధిలో ఉన్న పోలీస్ వారు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...

# ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి.!



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం పరిధిలోగల పోతారం (జె) గ్రామంలో బుధవారం తెల్లవారుజామున విషాద సంఘటన చోటుచేసుకుంది ప్రమాదవశాత్తు డాక్టర్ బోల్తా పడి లింగాల భాను అనే యువకుడు డాక్టర్ కింద చిక్కుకుపోయి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గ్రామస్తులను కలిచివేసింది. బోల్తాపడిన ట్రాక్టర్ ఇంజన్ కింద భాను శరీరం మొత్తం ఇరుక్కుపోవడంతో తలభాగం మాత్రమే బయటికి కనపడడంతో జె సి బి ల సహాయంతో ట్రాక్టర్ ను పైకి లేపి భాను మృతదేహాన్ని బయటకు తీశారు అనంతరం అక్కన్నపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

కుకునూరుపల్లి, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక): సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ గ్రామంలో పలువురు లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం పాలైనవారికి ప్రభుత్వం నుండి వచ్చే ఈ సహాయ నిధి ఆర్థికంగా కొంత ఉపశమనాన్ని కల్గిస్తుందన్నారు. లబ్ధిదారులైన ముద్దాపూర్ గ్రామానికి చెందిన పోగుల ధనుంజయ, కొంతం రాజయ్య, శ్రీనివాస్ లకు చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూం శ్రీకాంత్ రెడ్డి తోపాటు పెద్ద వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్లం సురేష్, ఆది రాములు, కొంతం బాలనర్సు, రిప్పల ఆంజనేయులు, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతోజరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ కు భూమాత పోర్టల్ కు చాలా తేడా. నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం

## పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు..:జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం (ములుగు) ఏప్రిల్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూమాత పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూమాత పోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# చలో వరంగల్ కేసీఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్ వేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి. కెసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్ వేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రవితోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్పోస్టర్ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వేశారు. సంగారెడ్డి జిల్లా నుంచి గులాబీ దండు వేలాదికదంతాలని బి.ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. కెసిఆర్ బహిరంగ సభ తో దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ సిద్ధంగా ఉంది టిఆర్ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ప్రజలందరూ వరంగల్ మహాసభకు వేలాదిగా కరెంట్ తొక్కాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసిబి వై చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్ పట్టణ కార్యదర్శి నరసింహులు మండల అధ్యక్షులు చక్రపాణి, విటల్, కార్యదర్శి గోవర్ధన్ మల్లేశం, మల్ల గౌడ్ శ్రావణ్ రెడ్డి, ప్రేమానందం విట్టల్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అంటేనే ఈడి, మోడీ..! ఐటీ దాడులు.!!

## కాంగ్రెస్ బలం పెరుగుతుందనే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి వేధింపులు.!!మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) బీజేపీ అంటేనే ఈడి,మోడీ ,ఐటీ దాడులు గా పని చేస్తుందని ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం పెరుగుతుండడం, ప్రజల కోసం అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేస్తుండడంతో బీజేపీ మీద వ్యతిరేకత జరుగుతున్న సందర్భంలో మా అధినాయకత్వం అయిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను నేషనల్ హెరాల్డ్ లో ఈడి పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు ఆయన హుస్నాబాద్ నియోజకవర్గంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పై ఏమైనా ఉంటే చర్యలు తీసుకోవచ్చు కానీ వేధింపుల కొరకు మాత్రమే ఉపయోగించుకొని హర్స్మెంట్ కోసమే ప్రభుత్వ విధానం నడుస్తుందని నరేంద్ర మోదీ కి ఇది మంచిది కాదని పార్లమెంట్ లో రాహుల్ గాంధీ కి జవాబు చెప్పలేక దేశ వ్యాప్తంగా బీజేపీ వైఫల్యాల పట్ల కాంగ్రెస్ పోరాటాలు చేస్తుందని మా పార్టీ ఇంకా రెట్టింపు ఉత్సాహంతో బీజేపీ వైఫల్యాల ప్రజా వ్యతిరేకత పై మా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు సోనియా గాంధీ రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉందని ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని వేధిస్తే మంచిది కాదని హెచ్చరించారు.

# మొగుళ్ళపల్లి మండలంలో బీభత్సవంగా వడగళ్ల వాన

## -రాలిపోయిన వడ్లు -చేతికొచ్చిన పంట

## చేజారి పోయినే..! -బోరున విలపిస్తున్న రైతు లోకుల పోయిన తిరుపతి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,16 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో మంగళవారం రాత్రి కురిసిన బీభత్సమైన వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన లోకులబోయిన తిరుపతి అనే రైతు అనే రైతుకు వందెకరాల వ్యవసాయ భూమి కలదు. దాంతో పాటు మూడేకరాల భూమిని కౌలుకు తీసుకొని మొత్తం ఐదేరాల భూమిలో వరి పంటను వేశాడు. అప్పులు తెచ్చి.. పెట్టుబడులు పెట్టి..పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు..ఇక ఆ పంట చేతికొచ్చి..అప్పులు తీరుతాయనే భరోసాతో కంటి నిండా నిద్రపోతున్న ఆ రైతుకు వడగండ్ల వాన శాపంగా మారింది. ఉరుములు, మెరుపులతో కురిసిన రాళ్ల వర్షానికి పొలంలోని వడ్లు మొత్తం కింద రాలి పంట చేజారి పోవడం.. చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో ఆయన పొలంలో గుండెలసేసిలా ఏడ్చాడు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. లేకుంటే మాకు ఆత్మహత్యలే శరణమని రైతు లోకుల పోయిన తిరుపతి కన్నీరు పర్యటమయ్యారు.

# ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్న పెండెం శ్రీనివాస్ గురు స్వామి



తుర్కపల్లి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం శ్రీనివాస్ గురు స్వామి 2025 ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం ఉజ్వల సంస్థ ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులకు, వివిధ రంగాల్లో సేవలకు గాను పెండెం శ్రీనివాస్ గురు స్వామికి గోసేవ, ఆధ్యాత్మిక సేవకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ప్రముఖ జ్యోతిష్య సంఖ్యాశాస్త్రా నిపుణులు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ, కేరళ జోతిష్యపండితులు శివనరసింహన్ తాంత్రిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి,సంస్థ ప్రతినిధి సతీష్ యాదవ్, ,మహాశాస్త్రసేవాసంస్థ చైర్మన్ సూదగాని రాజుగురు స్వామి పాల్గొన్నారు. తుర్కపల్లి మండల వాసికి ఉగాది నంది పురస్కారం రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఆలేరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం రోజున ప్రమాణస్వీకారం చేశారు.తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు.అధ్యక్షులు మిరియాల వనమరాజు, అధ్యక్షతన ఎన్నికల అధికారులు హనుమంతు, సిద్దులు,మురళీకృష్ణ నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన బార్ ఎన్నికల్లో అధ్యక్షులుగా మిరియాల వనమరాజు ఎన్నికయ్యారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షుడుగా తుంగ హరికృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ఎండి చాంద్ పాషా,సహాయ కార్యదర్శిగా రావుల రవీందర్, కోశాధికారిగా ఫారునది రవికుమార్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ ఎన్నికకు సహకరించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయవాదుల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు జూకంటి రవీందర్ పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు.

## అధికారులు,ప్రజాప్రతినిధులు

# కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16అధికారులు,ప్రజాప్రతినిధులు కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన,చర్చించిన,పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు,వాటి ఇంప్లిమెంటేషన్,వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద అవగాహన తీసుకోవడం జరిగింది.ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారు,అవిప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.స్థానిక శాసనసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుంది

కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.కింద ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటది ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది అని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలి పారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# అర్హులైన అందరికీ పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలి

## అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం-మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 16:నల్లగొండ జిల్లాలో అర్హులైన పేదలందరూ రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకొని ఆరు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలియజేశారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రేషన్ కార్డులలో చేర్పుల మార్పులకు అవకాశం ఇవ్వాలని కోరారు మహిళా పొదుపు సంఘాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ వెంటనే మంజూరు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబొయిన వరలక్ష్మి కొండ అనురాధ జిట్టా సరోజ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



మెదక్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) ధాన్యంకొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందుఆర్డీవోలు తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులతో భూ భారతి చట్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్.. .భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి. .కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి లో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా మన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యంఅధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి భీభత్సానికి ధ్వంసమైన ఇంటిపైకప్పు





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 16 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రం లో మంగళవారం రాత్రి గాలి భీభత్సానికి ధ్వంసమైన ఇంటి పైకప్పు. ఇంటి పైభాగంలో ఉన్న రేకులు గాలికి కొట్టుకుపోయి ఖాళీ ప్రదేశంలో పడడంతో ఇంట్లో ఉన్నవారికి పెను ప్రమాదం తప్పింది. మొగుళ్లపల్లి మండలం పోతుగల్ గ్రామంలో రేణుకుంట్ల రాజయ్య తోపాటు బొల్లెని తిరుపతి కుటుంబ సభ్యులు రాత్రి ఇంట్లో నిదురించే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీగా వీచిన గాలికి రేకుల షెడ్డు పై భాగంలోని రేకులు మొత్తం, గాలికి కొట్టుకుపోగా ఆ సమయంలో ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రాణ నష్టం జరగక ఆస్థి నష్టం జరిగింది.మొగుళ్లపల్లి పోతుగల్ ప్రధాన రహదారికి కొర్కిశాల పోతుగల్ మధ్య రోడ్డుపై చెట్లు విరిగి పడి వాహనదారులకు అంతరాయము కలుగడంతో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లపెల్లి రాములు గౌడ్ రోడ్డుపైన ఉన్న చెట్లను గ్రామ యువకుల సహాయంతో చెట్లను తొలగించి గ్రామములోని రేణుకుంట్ల రాజయ్య, బొల్లెని తిరుపతి ఇంటికి వెల్లి పరిస్థితిని పరిశీంచారు. గాలి భీభత్సానికి ఇండ్లు ధ్వంసమైన నిరాశ్రయులైన రేణుకుంట్ల రాజయ్య, బొల్లెని తిరుపతి లు మాట్లాడుతూ.ప్రభుత్వం మాకు ఆర్థికంగా ఆదుకొని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును వేడుకున్నారు.

# ఈడి ముసుగులో ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు

## - దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న బిజెపి సర్కార్ - సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా - బీజేపీ పై మండిపడిన ఆంక్షారెడ్డి




గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక): ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొక్కం సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సీనియర్ విద్యార్థుల కు ఫస్ట్ మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు మంగళవారం రోజు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం అధ్యక్షత వహించారు.వారు మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తగిన సూచనలు చేసారు.కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.రవిందర్ మాట్లాడుతూ...విద్యార్థులందరూ ఇక్కడితో చదువు ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని అప్పుడే వారి చదువుకు ఒక సాఫల్యత ఏర్పడుతుందని తెలిపారు.డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...సమయాన్ని ఎలాసద్వినియోగం చేసుకోవాలి,క్రమశిక్షణ తో ఎలా విజయాన్ని అందుకోవచ్చు,డబ్బుకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వాలి అలాగే ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రుల ఆశయాలను విద్యార్థులు ఎలా నెరవేర్చవచ్చో తెలిపారు.డాక్టర్ సిఎచ్ జానయ్య స్టాఫ్ క్లబ్ సెక్రటరీ విద్యార్థులకు ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాదించడానికి అవసరమైన మెలకువలను సూచించారువినందకుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ మాట్లాడుతూ.ఈ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచుకోవడములో విద్యార్థులు తగిన సహకారం అందించాలని తెలిపారు.డాక్టర్ ఎన్.ముత్యాలు,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ..ఉన్నతమైన లక్ష్యసాధన కోసం ఎలా కృషి చేయాలో సూచించారు.ఎం . విద్యాసాగర్ కామర్స్ లెక్చరర్ మాట్లాడుతూ..ఉద్యోగ సాధన,ఉద్యోగం అవశ్యకత గురించి వివరించారు.ఎంబాలరాజు కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ కళాశాల అభివృద్ధి కి విద్యార్థులు భవిష్యత్తులో తగిన సహకారం అందించాలని తెలిపారు.ఈ వీడ్కోలు సమావేశం లో డాక్టర్ ఎన్ సి సౌజన్య,డాక్టర్ జ్యోతి,శ్రీమతి నాగమణి,శ్రీ కర్ణాకర్ జేకేసీ మెంటార్,శ్రీ ఉదయ్ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.విదార్థులు మాట్లాడుతూ..తమకు ఈ కళాశాలతో,ఇక్కడి స్టాఫ్ తో ఉన్న అనుబంధాన్నిఅభిమానాన్ని చెబుతూ కన్నీళ్ల పర్యంతమయ్యారు.కళాశాలలో ఏర్పాటు చేసిన నృత్య,సాంస్కృతిక ప్రదర్శనలు వీడ్కోలు సమావేశాన్ని అలరించాయి.

# ప్రతి పల్లె కదలి రావాలి కదం తొక్కుతూ...!

## చరిత్రలో నిలిచిపోయే సభ- కేటీఆర్ సేన మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్ ..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,16 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కేటీఆర్ యువసేన మండల అధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ ను గమ్యంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తం గా బిఆర్ఎస్ కార్యకర్త లు, ప్రజలు ఉత్సాహం తో కదలికలోకి వస్తున్నారని. కేటీఆర్ సేన మండలఅధ్యక్షుడు తెలిపారు. "పల్లె పల్లె కదలి రావాలని నినాదంతో ప్రతి ఊర్లో నూ చైతన్యం వెల్లి విరుస్తోందని. 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమవుతుందని. ఈ సభ కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదని. ఇది ఒక విశాల సంకల్పానికి సంకేతమని. ఉద్యమాన్ని గుర్తు చే సుకుంటూ, భవిష్యత్తు దిశగా ప్రజలను నడిపించే ప్రయ త్నం. ఉద్యమ కాలం నుంచీ సాధన వరకూ మార్గనిర్దేశ కుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేందుకు సిద్ధమవు ఉన్నారని తెలిపారు. గ్రామాలన్నీ ఒక్కటై, బండి మీద బండి, పాదా లపై పాదాలు వేసుకుంటూ, ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయని "మన తెలంగాణ కోసం మళ్లీ కసితో ముందుకు సాగుతోందని ప్రతి వాడలోనూ, ప్రతి గూడెం లోనూ ఉద్యమాత్మక జోష్ చల్లరాని ఉత్సాహాన్ని నింపు తోందని. ఈనేపథ్యంలో, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.. వెనుకంజ లేదు వెనక్కి తిరిగే అవసరం లేదు. అన్నదమ్ములారా అక్కచెల్లెళ్ళారా బండి ఎక్కండి, కెసిఆర్ సభకు రండి వరంగల్ రజతోత్సవ సభను ఘనవిజయం చేద్దాం అని పిలుపునిచ్చారు.

# ఎన్సిసి అడ్వెంచర్స్ క్యాంప్,కోర్స్ పూర్తిచేసిన ఎన్సిసి అధికారి దూడల వెంకటేశ్.



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16ఈనెల ఆరవ తేదీ నుండి 16వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ లోని కుల్లు జిల్లా మనాలి లోని ఏబివిఐఎస్ఏఎం (అటల్ బిహారీ వాజ్పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ అలైడ్ స్పోర్ట్స్) లో జరిగే ఆలిండియా అడ్వెంచర్స్ క్యాంప్,కోర్సు కు తెలంగాణ నుండి ఎంపికైన స్థానిక ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఆ క్యాంపులోని అడ్వెంచర్స్ అండ్ మౌంటనీరింగ్ కోర్సుని విజయవంతంగా పూర్తి చేశారు.కోర్సులో భాగంగా బేసిక్ మౌంటనీరింగ్,నేచురల్ రాక్ క్లైంబింగ్, రివర్ క్రాసింగ్,ఆ ప్రాంతాలలోని అత్యంత ఎత్తయిన పర్వతాల పైకి ట్రెక్కింగ్ తదితర విభాగాలలో పాల్గొని పూర్తి చేయడం జరిగింది.ఈ కోర్సు లో అత్యంత కఠినమైన 6398 అడుగుల ఎత్తులోవున్న మనాలి నుండి 8440 అడుగులలో 13 కి.మీ లో ఉన్న సోలాంగ్ వ్యాలీ వరకు జరిగిన ట్రెక్కింగ్ మరియు సోలాంగ్ వ్యాలీ నుండి 10500 అడుగుల ఎత్తులో ఉన్న అక్కడి మంచు పర్వతాల ఎత్తుకు చేరుకొని అత్యంత కఠినమైన దారుల్లో కిందకు చేరుకునే సాహసోపేతమైన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.అదేవిధంగా తాళ్ల సహాయంతో నదులను దాటడం,కొండలను ఎక్కడం దిగడం లాంటి ఎన్నో కఠినమైన ప్రక్రియలను పూర్తి చేసిన వెంకటేష్ ఇనిస్టిట్యూట్ సీనియర్ డైరెక్టర్ గౌతమ్ ఠాకూర్ నుండి బ్యాడ్జి ని పొందారు.అల్ ఇండియా నుండి వందమంది కాడెట్లు మరియు ఇద్దరు ఎన్సీసి అధికారుల బృందం ఈ కోర్స్ కి ఎంపికయ్యి కోర్స్ ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా పదవ తెలంగాణ బెటాలియన్ అధికారులు ఎన్సీసి అధికారి దూడల వెంకటేశ్ ని అభినందించారు.

# వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## - వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారు- పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 10 వేల ఆర్థిక సాయం అందిస్తుంది.- రైతులు అధైర్య పడొద్దు- హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానలతో భారీ పంట నష్టం.- పంట నష్టాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం పంతులు తండా లో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన పంటలను బుధవారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. పంతులు తండా లో వడగండ్ల వాన వల్ల వరి పంట కి భారీగా వడ్లు రాలిపోయి నష్టపోవడంతో రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు అక్కన్నపేట మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన వివరాలు సమర్పించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల నష్టపరిహారం ప్రకటించిందని అన్నారు ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయాధికారులు వచ్చి దీనిపై రిపోర్ట్ చేయడం జరిగిందని అకాల వర్షం వల్ల జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చలేరని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించిందని తెలంగాణ వ్యాప్తంగా ఉత్తర తెలంగాణ లో వడగండ్ల వాన వల్ల కూరగాయల పంటలు , వరి,మామిడి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ లెక్కలు తీస్తుందని మంత్రి తెలిపారు ఈ ప్రాంతమంతా గౌరవెల్లి నీళ్లు వచ్చినట్లయితే మరింత అభివృద్ధి చెందుతుందని మండలంలో 40-50 వేల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది..ఇప్పుడు 30 వేల ఎకరాల వరకు సాగు అవుతుందని రైతు వేదికల ద్వారా. రైతులకు అవగాహన కల్పించి ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ వచ్చింది కాబట్టి ఆయిల్ ఫాం పెట్టాల ఆవాహన కల్పిస్తూన్నామని కూరగాయల పెంపకానికి ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి తెలిపారు.

# కార్మిక హక్కులు- సంక్షేమం కోసం సీఐటీయూ గెలిపించండి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేశం




సదాశివపేట, ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక ) సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో జరగబోయే ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం హక్కుల కోసం నికరంగా నిజాయితీగా పోరాడే సీఐటీయూ సంఘాన్ని గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం పిలుపునిచ్చారు. ఈరోజు సదాశివపేట పట్టణంలో ఉన్న బంగారు మైసమ్మ గుడి దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్ లో ఎంఆర్ఎఫ్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం హాజరై మాట్లాడుతూ సిఐటియు సంఘం కార్మికుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నది అన్నారు జిల్లాలో అనేక పరిశ్రమల్లో కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తూ మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తున్న చరిత్ర సిఐటియుకు ఉందన్నారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో గతంలో సీఐటీయూ నాయకులు చుక్కా రాములు గారు అనేక కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.%ఎ్యు% పాయింట్లు మొదట పెంచడంలో దసరా కామన్ హాలిడే ఇప్పించడంలో కార్మికులకు గ్రేడ్ చేంజ్ చేయడంలో అనేక విధానపరమైన అంశాలను కార్మికులకు సాధించి పెట్టిన ఘనత సిఐటియు సంఘాని ది అన్నారు ఎంఆర్ఎఫ్ కార్మికుల యొక్క భవిష్యత్తు కోసం వారి హక్కుల కోసం నిజాయితీగా పోరాడే సిఐటియు సంఘం ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఐటియు సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు ,,రాజు ,రేవనప్ప బాగా రెడ్డి రమేష్ రెడ్డి, వెంకటేశం ,ఎండి హాజీ, కృష్ణమూర్తి ,శాంతకుమార్ విజయవీర్, శివకుమార్, ధనరాజ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక ):తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి కి అత్యంత ప్రీతిపాత్రులైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించడం జరిగింది వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరడం జరిగింది. కార్యక్రమం లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడుపు మహేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి, ఉపధ్యక్షులు, యడవల్లి వీరబాబు, కొలపూడి యోవాను, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు కుక్కలు వెంకన్న, పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు సలిగంటి గణేష్ తదితరులు పాలొగొన్నారు

## ఘనంగా ప్రముఖ కార్డియాలాజిస్ట్ రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న ప్రముఖ కార్డియాలాజిస్ట్ ఐకాన్ అఫ్ హెల్త్ కేర్ అవార్డు గ్రహీత రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు నేరేడుచర్ల పీహెచ్సి నందు ఇన్పేషంట్ లకు పండ్లు పంపిణి చేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి గా ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న డాక్టర్ కరుణాకర్ ఎంతోమంది హృదయాలను వెలిగిస్తునటువంటి డాక్టర్ గారు మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యఅధికారి పున్న నాగిని షిరిడీ సాయి సేవ ఆశ్రమం చైర్మన్ దేవరశెట్టి వెంకన్న, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, బచ్చలకూరి శ్రీనివాస్ (డాల్ఫిన్) నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, దిరావత్ శివనాయక్ తదితరులుపాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం: - నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక) నర్సాపూర్ మండల పరిధిలోని కాజీపేట గ్రామానికిచెందిన చింతమల్ల యాదమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?25,500/బిఇరవై ఐదువేల ఐదువందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హైదరాబాద్ మాదాపూర్ లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్థితి గతులు బాగాలేక వైద్యం చేయించుకునే స్థోమత లేక అనేక మంది అప్పులు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు కావున వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగారి సుధాకర్ రెడ్డి , శీలమంతుల నాగేష్ ,యాదగిరి, పల్లె వీరేష్ , మచ్చురి రమేష్ ,నజీర్ , బోయిని అశోక్ , సిమ్మ ల్, కొట్టాల రమేష్ ,తమ్మలి వేణు,తదితరులు పాల్గొన్నారు..

## సిఎంఆర్ఎఫ్ చెక్కుని అందజేసిన బి అర్ ఎస్ నాయకులు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్16( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకుఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కృషి తో మంజూరైన54,000/- విలువ గల చెక్కును రంజోల్ గ్రామానికి చెందిన రాము కు అందజేసిన సీనియర్ నాయకులు నామ రవికిరణ్ సత్యం ముదిరాజ్ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాయకులకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలియజేశారు

## తాగునీటికి సమ్మక్క సాగర్ బ్యారేజ్ నీరు విడుదల:జిల్లా కలెక్టర్. జితేస్,వి,పటేల్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లా కలెక్టరేట్ పరిధిలోని. ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడిన. జిల్లాలో త్రాగు నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుంచి నీరు విడుదల చేసినట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణతో మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారుల సమన్వయతో 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు..

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 16( తెలంగాణ పత్రిక) :సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం నాడు మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టొఫర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు.సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని,వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,విజయ్,రమేష్, రాంబాబు,లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలతో 56వ పుట్టినరోజు జరుపుకున్న తెలుగు పంతులు



గరిడేపల్లి:ఏప్రిల్16(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనే సంకల్ప భాగంగా కీతవారిగూడెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా బోధిస్తున్న పిట్టల నాగేశ్వరరావు. తనపుట్టిన రోజు 16-04-2025 నాడు 56వ పుట్టిన రోజు జరుపుకున్నారు.ఎల్లప్పుడు పిల్లలకోసము ఆలోచిస్తూ.పిల్లల అభ్యున్నతకు పాటుపడి తను సొంత ఖర్చులతో స్వయంగా అద్భుతంగా వంటలు వండి సాంప్రదాయపద్ధంగా వడ్డించి.పిల్లల మనసులలో గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారు.పిల్లలను బడికి రప్పించడం ములోని వచ్చిన పిల్లలు మంచి జ్ఞానాన్ని అందించడంలోను, తల్లిదండ్రులతో అందుబాటులో ఉంటూ అలాగే నైతిక విలువలను పెంపొందించడంతో పాటు సలహాలు సూచనలు అందచేస్తారు. అలాగే కెరియర్ గైడెన్సను అందిస్తారు. తల్లిదండ్రులతో పిల్లలను ప్రేమగా చూడడం వలన పిట్టల నాగేశ్వరరావు కాస్త పిల్లల నాగేశ్వరరావు రీతిగా మారాడు. ఎన్నోకష్టాలను అనుభవించి ఈనాడు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కేవలం చదువువలనే అన్ని అన్నారు. ఇట్టి కార్యక్రమాలలో బడి పిల్లలు, ప్రధానోపాధ్యాయులు సువర్ణ మేడం గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువులలో గాలి కుంటూ వ్యాధి నివారణ కు ఉచితంగా టీకాల కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16:పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ,తెలంగాణా ప్రభుత్వ%శీ% ఆద్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పశువులలో గాలి కుంటూ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాల వేయడం జరుగుచున్నది.

ఇందులో భాగంగా ఆరవ విడత గాలి కుంటూ వ్యాధి నివారణ కార్యక్రమం 15.04.2025 నుండి 14.05.2025 వరకు నిర్వహించడం జరుగును.గాలి కుంటూ వ్యాధి నివారణ కార్యక్రమం ప్రతి గ్రామంలో ఉదయం 8 గంటలకు నిర్వహించబ డును. కావున సమస్త మండల అధికారులు,గ్రామ ప్రత్యేక అధికారులు, పాల సంఘం చైర్మెన్ మరియు సమస్త ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమం గురించి అందరికి తెలిపవలసినదిగా కోర్నైనది.ఈ వ్యాధి సోకిన పశువులు నోటిలోను మరియు కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి పశువులు సరిగ్గా నడవలేవు అలాగే మేత కూడా తినలేవు దీని వలన పాలాదిగుబడి మరియు నాణ్యత తగ్గిపోతాయి.కలుషితమైన గాలి నుండి మరియు తల్లి పశువుల నుండి దూడలకు ఈ వ్యాధి సోకుతుంది.ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి పశువులకు రక్షణ కల్పించాలి.ప్రస్తుతం అందుబాటులో ఉన్న టీకాలను అందించడం మంచిది.జిల్లాలో మొత్తం 1,57,200 డోసులు గాలికుంటు టీకాలు అందుబాటులో ఉన్నాయ.

వాటితో గోజాతి మరియు బర్రె జాతి పశువులకు టీకాలు వేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొరకు జిల్లాలోని 17 మండలాలో మొత్తం 46 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగినది. టీకాల వేసిన పశువుల సమాచారాన్ని ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుంది.కావున జిల్లాలోని రైతులందరు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లాలోని అందరూ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### -ఉపాధి హామీ పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక, నల్లగొండ ఏప్రిల్ 16: అన్ని గ్రామాలు, తండాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ, సంబంధిత అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని, అందువల్ల గ్రామాలు, తండాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే సమస్యను పరిష్కరించాలని, మండల స్థాయిలో వీలుకాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలంలో ఉన్న గ్రామాలు, తండాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని, గుర్తించిన పనులు చేపట్టేందుకు కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు



పూర్తిచేయాలని, నియోజకవర్గ అధికారుల నియామకం ,అలాగే 200 ఇండ్లకు ఒక అధికారి నియామకం, జాబితా పరిశీలన అంశాలపై సమీక్షించారు .జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడారు.చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడివో మునయ్య, తదితరులు ఉన్నారు.

## రిజర్వాయర్ ముప్పనకు గురయ్యే గ్రామాలకు పునరావస కేంద్రాలు ఏర్పాటు

### అధికారులతో సమీక్ష సమావేశం- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 16:శివన్న గూడెం రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే గ్రామాల స్థానంలో ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రాలకు 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,ఇతర అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు.ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా శివన్న గూడెం రిజర్వాయర్ కింద భూసేకరణ ,తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శివన్నగూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న చర్లగూడెం, వెంకేపల్లి ,వెంకేపల్లి తండాలు ముంపునకు గురవుతుండగా, వీటి స్థానంలో పునరావస కేంద్రాల నిర్మాణానికి సుమారు 80 ఎకరాల స్థలం అవసరం ఉన్నట్లుగా గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు జిల్లా



కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో కార్యాలయానికి ఇన్వర్టర్ ను మంజూరు చేశారు.

## ఎన్ హెచ్,9 ఛానల్ అధినేత ముత్తినేని తండ్రి మరణం పట్ల సంతాపం తెలిపినరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. ప్రముఖ ఛానల్ ఎన్ హెచ్,9 అధినేత పాల్వంచ నివాసి ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు. అనారోగ్యంతో మరణించారు. బుధవారం దమ్మపేట సెంటర్ లోని ముత్తినేని స్వగృహంలో నాగేశ్వరరావు భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనగాల నారాయణరావు, బద్దికిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కందుకూరు రాము, దొప్పలపూడి సురేష్, డిష్ నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, చల్లగుండ్ల వీరభద్రం, కొత్తపల్లి సోమయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, కొప్పుల రవీందర్, ఉండేటి శాంతి వర్ధన్ కాపర్తి చారి, మస్నా శీను తదితరులు పాల్గొన్నారు.



## ఆకుకూరలుఆరోగ్యానికి మేలు



గుండాల, తెలంగాణ పత్రిక: మండల పరిధిలోని వెల్మజాల అంగన్వాడీలో పోషణ పక్షం, లో భాగంగా సూపర్ వైజర్ యాకుపాషా బెగ0 మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఐరన్. మరియు కాల్సియం. విటమిన్ కలిగిన ఆహారం తీసుకోవాలని బిడ్డ పెరుగుదల,బరువు, ఎత్తు విషయం లో తల్లులు తగు శ్రద్ధ వహించాలని, సరైన పోషకాలు అందేలా చూడాలని, బాలామృతం ప్రతి రోజు 100గ్రామ్ లు పెట్టాలని తల్లులు పోషకాహారలోపం తో ఉ ఒడకూడదు. తి నే ఆహారం అన్ని రకాల పోషకాలు ఉండేలా పప్పులు, పాలు, పెరుగు,పండ్లు తీసుకోవాలని, తద్వారా మన శరీరానికి అన్ని రకాల విటమిన్ స్, ప్రోటీన్స, లభించును,బిడ్డ, కు మొదటి 1000రోజులు చాలా ప్రాముఖ్యత గురించి వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత, సిమంతం తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం సూపర్ ఆశాలు మం జుల. రేణుక,అంగన్వాడీ టీచర్లు తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య.



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం లోని పాచిల్ల, గుండాల గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తుందని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి సేవలు పార్టీకి చిరస్మరణీయం



గుండాల, తెలంగాణ పత్రిక: మాజీ సర్పంచ్ ఆది యాదగిరి సేవలు పార్టీకి చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన ఆది యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహంపై పూలమాలలు ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధియే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల కృషి కోసం విద్యార్థి యువజన కూలి మహిళ సంఘాలను ఏర్పాటు చేసి సర్పంచ్ గా గ్రామంలో అనేక సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జనగాం జిల్లా కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమణి హరిచంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేష్, సహాయ కార్యదర్శి వై దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి అనంతల రామచంద్రయ్య, కార్యవర్గ సభ్యులు జి మోహన్ రెడ్డి, సత్యనారాయణ బి. స్వామి పాల్గొన్నారు

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 16( తెలంగాణ పత్రిక) గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎండి శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు వీరు, బాలేష్, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ బహుకరించిన మాజీ హెచ్ ఎం కొంజెటి కరుణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16 పుష్కర కాలానికి పైగా రాజపేటలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా ఆదర్శమైన విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన తరవాత పదవి విరమణ పొందిన కొంజేటి కరుణ కుమారి పాఠశాలపై, రాజపేట గ్రామంపై ఉన్న అభిమానంతో విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ సుమారు 20 వేల రూపాయల విలువచేసే స్మార్ట్ టీవీ ని పాఠశాలకు బుధవారం బహుకరించారు.ఈ సందర్భంగా రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ ,రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్,ఉపాధ్యాయ బృందం రామలింగ చారి,పేరెంట్స్,గ్రామ పెద్దలు కరుణ కుమారి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాముకుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, సిఆర్ పి అశోక్ ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగార్జున,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం



తుర్కపల్లి ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తుర్కపల్లి మండలంలో డిప్యూటీ తహసిల్దార్ కి ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కోశాధికారి జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాము ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్ లో కూడా ఎఫ్.టి ఇవ్వాలని 4779 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఇంద్రయ్య, మల్లేష్ , సుజాత, కళ్యాణి, రవి ,హుస్సేన్ ,రాజు ,జయలక్ష్మి, భవాని ,మాధవి పాల్గొన్నారు.

## ఐకేపీలో కాంటావేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి : అదనపు కలెక్టర్ రాంబాబు



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం బరాకత్ గూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సెంటర్ ఇన్చార్జికి ప్రతిరోజు ధాన్యం తీసుకువచ్చే రైతుల వివరాలు నమోదు రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా మ్యాచరు పరిశీలించి నమోదు చేయాలని ఏ రోజు కా రోజు కాంటావేసిన ధాన్యమును మిల్లులకు తరలించాలని సూచించారు. అకాల వర్షాలు ఉన్నందున ధాన్యం రాశులపై తడవకుండా పట్టాలు కట్టాలని సూచనలు జారీ చేశారు. అనంతరం మునగాల ఎస్సి బాలికల హాస్టల్, మునగాల యందు వంట గదిని, సరుకులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పిడిఎస్ బియ్యమును పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు ఎంఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, శ్వేత, ఏఈఓ రేష్మ, పిఏస్ఎస్సి బసవయ్య, సెంటర్ ఇన్చార్జ్ సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్ కళాకారులకు సన్మానం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16 అర్ట్ కళకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ అధ్వర్యంలో ఆర్ట్ కళాకారులైన నరసింహారావు,చందు,సురేశ్,భరత్ లను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్ట్ కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కనువిందు చేసే కళా నైపుణ్యం సామాజిక మార్పుకు అవసరమన్నారు. సన్మానం పొందిన ఆర్ట్ కళాకారులు మాట్లాడుతూ నేరేడుచర్ల అర్ట్ కళకారులను వాసవి క్లబ్ గుర్తించి సన్మానించటం గర్వంగా ఉందన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు వూటుకూరి నటరాజు, వుప్పల పుల్లయ్య, చెరకు రాము, లక్ష్మణ్, ప్రసాద్, వెంకటనర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## వేంసూరు మండలంలో సండ్ర పరామర్శలు

వేంసూరు, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం చౌడవరం గ్రామానికి చెందిన ఐకెపిలో పనిచేస్తున్న వివో పసుమర్తి సత్యనారాయణ సతీమణి లక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ ను పరామర్శించారు.ఆళ్ల గోపాలరావు సీనియర్ నాయకులు ఇటీవల మరణించగా ఆయన ఇంటికి కూడ వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గొర్ల సత్యనారాయణ రెడ్డి, మూడు రామ్ దాసు ,లక్కనబోయున నాగేశ్వరరావు, గడ్డం పుల్లారెడ్డి, చెన్నునరసింహ స్వామి, పసుమర్తి శ్రీనివాసరావు, గండ్ర వీర వెంకట రెడ్డి, కంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది

### .... జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 16) మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి.రఘునాధపాలెం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు. ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల





పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లను

# అందజేసిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 16): వేసవి ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎదుర్కొనే అవస్థలను కొంత వరకు తగ్గించడానికి పోలీస్ ఉన్నతాధికారులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి చలువ కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ఉద్దేశ్యంతో నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అందజేసిన చలువ కళ్లజోళ్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, మేడంపూడి రామజ్యోతి, (బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా అందజేసిన




చలువ అద్దాలను ప్రతీ ఒక్కరు చక్కగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై వెంకన్న, సాగర్, రాము పాల్గొన్నారు.

## బీసీ ఎస్టీ మైనార్టీల భాగస్వామ్యం లేని అంబేద్కర్ జయంతి

### భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్ , మల్లెల రామనాథం

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,స్థాయిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఈ సమాజంలో సగభాగానికి పైగా 56 శాతంగా ఉన్న బీసీలను మిగతా ఎస్టీ, మైనారిటీలను భాగస్వామ్యం చేయకపోవడం అత్యంత బాధాకరం అంబేద్కర్ అందరికీ మహనీయుడు అటువంటి మహనీయుని జయంతిని కేవలం ఒక ఎస్సీ వర్గం వారితో కమిటీని నియమించడం , ఆహ్వానితుల్లో గాని , వేదిక పైకి గాని బీసీ, ఎస్టీ, మైనార్టీలను ఆహ్వానించి ఆ వర్గాలకు అంబేద్కర్ చేసిన కృషిని, ఆ వర్గాల వారితోనే తెలియజెప్పే అవకాశం కల్పించకపోవడం ఐక్యతకు ఆటంకం ప్రపంచ స్థాయి మహనీయుని ఒక ఎస్సీలకి పరిమితం చేయడం ద్వారా వారి స్థాయిని తగ్గించి అవమానించారు.భారత రాజ్యాంగం



ద్వారా ఈ సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలు అందించడం ద్వారా ఈ దేశంలో,సామాజిక న్యాయం, జరగాలన్న వారి కలలు నిజం కావాలంటే అన్ని వర్గాలు చైతన్యంతో ఐక్యం కావడమే పరిష్కారం అన్న విషయాన్ని నిర్వాహకులు గుర్తించకపోవడం విచారకరం బాధాకరం అవమానకరం ఆధిపత్య వర్గాలకు ఆనందకరం. భవిష్యత్తులోనైనా ఈ అనైక్యతను అధిగమించి నిర్వాహకులు అంబేద్కర్, అందరి వాడని నిరూపిస్తారని కేవలం మూర్తిని కొలవడం వరకే పరిమితం కాకుండా వారి స్ఫూర్తిని పొందాలని వారి ఆశయ సాధనలో అందర్నీ భాగస్వాములు చేస్తారని ఆశిస్తున్నాను. మల్లెల రామనాథం .భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

### నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక)ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.క్రికెట్ బెట్టింగులు,ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు




చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ఆడపిల్లలే రేపటి బంగారు తల్లులు

### మండల స్పెషల్ ఆఫీసర్ సునీత

కల్లూరు. ఏప్రియల్. 16.(తెలంగాణ పత్రిక):నేటి ఆడపిల్లలే రేపటి బంగారు తల్లులని కల్లూరు మండలం స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీరాంపురం లోని బాలింత మెరుగు పూజిత, నాగేంద్రబాబు దంపతుల గృహములో నిర్వహించిన మా ఇంటి మన దీపం కార్యక్రమంలో సునీత మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి జన్మోత్సవవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం ను బాలింతలు అన్ని రంగాలలో విజయాలలో ఆడపిల్లలది అగ్రస్థానం అన్నారు.గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించడం వలన సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో మంచి విజయాలు సాధించి సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తారని అన్నారు. ఏ సి డి పి ఓ రత్తమ్మ పర్యవేక్షణలో మెరుగు పూజిత నాగేంద్రబాబు



దంపతు లను, కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్,ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామపంచాయతీ ఈవో నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని, అంగనవాడి టీచర్లు లిల్లీ జానీ, ప్రసన్న , రాణి,నాగమణి తదితరులు పాల్గొన్నారు

## కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా..



పెనుబల్లి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, కుప్పెనకుంట్ల గ్రామంలో బుధవారం జరిగిన గద్దె శ్రీను కుమారుడు తరుణ్, ఆళ్ల ప్రసాద్ కూతురు సోనిక నిశ్చయతాంబూలాల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండలం, కుప్పెనకుంట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా సమక్షంలో వినుకొండ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ జన్మదిన వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా జరిగాయి. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



వేంసూరు, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం చౌడవరం గ్రామానికి చెందిన నాగబోయిన లక్ష్మయ్య, సీత దంపతుల కుమారుడు సత్యనారాయణ ల, అదే గ్రామానికి చెందిన పాలగాని గోపాలరావు , సత్యావతి దంపతుల కుమార్తె అనూష ల వివాహ శుభ కార్యక్రమానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొర్ల సత్యనారాయణ రెడ్డి, మూడు రామ్ దాసు ,లక్కనబోయున నాగేశ్వరరావు, గడ్డం పుల్లారెడ్డి, చెన్నునరసింహ స్వామి, పసుమర్తి శ్రీనివాసరావు, గండ్ర వీర వెంకట రెడ్డి, కంచర్ల వెంకటేశ్వరరావు తదితరులున్నారు

## కొత్తగూడెం బస్టాండ్ లో వర్షం వస్తే చిత్తడి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం. కొత్తగూడెం ఏరియా బస్టాండ్ లో. వర్షం వస్తే. బస్టాండ్ వెలుపుల. అంతా వర్షపు నీల మయం. చిన్న చిన్న వర్షానికి. పైకపు లీకై. బస్టాండ్ ఆవరణలో. అంతా వరదమయం. చోద్యం చూస్తున్న. ఆర్టీసీ ఆర్ఎం. ఇకనన్న స్పందించి. లీకేజ్ నుంచి వచ్చే వర్షపు నీటిని. అదుపు చేయాలని. ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని ఏలనాటి బస్టాండ్ ను. పట్టించుకునే నాధుడే లేక. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే కొత్తగూడెం బస్టాండ్. స్థానిక ప్రజాప్రతినిధులు. గొప్పలు చెప్పుకుంటూ. కొత్తగూడా నీ సస్యశ్యాలను చేస్తున్నామని. చెప్పుకుంటూ కాలాన్ని వెల్లబుచుతున్నారు. ఇకనన్న ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి. అపరిశుభ్రత ఉన్న. కొత్తగూడెం బస్టాండ్ ను. ఆధునిక అంగులతో రూపుదిద్దుతాలని. ప్రయాణికులు కోరుకుంటున్నారు. కనీసం పెయింట్లు కూడా వేయకుండా. చోద్యం చూస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి. మరమ్మతులు చేయించి రంగులు వేపించి. రూపుదిద్దాలని. ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు.



# నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,ఏప్రిల్,16, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో 21 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోయల్ కార్ మస్తాన్ అన్న వాళ్ళ కూతురు నిశ్చితార్థానికి హాజరైన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజు, ఎల్లోజి, శశి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి



వేములవాడ,ఏప్రిల్,16, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి,టీయూడబ్ల్యూజే స్టేట్ (ఐజేయు)అధ్యక్షుడు విరాహత్ అలీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు అద్దాల మండపంలో ఆశీర్వదించగా ఈవో వినోద్ లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ లు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్ ,పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ , గిరి, జర్నలిస్టు నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ కుటుంబం పై బిజెపి ప్రతీకార చర్యలకు పాల్పడుతుంది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ పై దాడులు కొనసాగుతున్నాయి.**
**- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు లో చార్జ్ షీట్ లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేసి బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నేడు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇన్కమ్ టాక్స్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గతో పాటు ఇతర ముఖ్య నేతలు హాజరై బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఈ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం తమ ఆస్తులను ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై బీజేపీ ప్రతికార చర్యలకు పాల్పడుతోంది.బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ పార్టీపై దాడులు కొనసాగుతున్నాయి, దేశవ్యాప్తంగా కార్యకర్తల,అభిమానుల విరాళాలతో నడిపించిన నేషనల్ హేరాల్డ్ పత్రికకు అక్రమ ఆస్తులను అంటగడుతూ కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన సోనియా రాహుల్ గాంధీ లపై కేసులు పెడుతున్నారుకాంగ్రెస్ పార్టీపై 2014 నుండి బిజెపి నేత సుబ్రమణ్య స్వామి ఫిర్యాదుల నుండి మొదలైన కుట్ర కుతంత్రాలు 11 సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి మా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారి పై బురద జల్లడానికి కుట్రలో భాగంగా పథకం ప్రకారం నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు చార్జి షీట్ లో సోనియా రాహుల్ గాంధీ పై కేసు నమోదు చేశారు, గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ అక్రమాలకు పాల్పడినారు. కాంగ్రెస్ నేతల మంచితనాన్ని అలుసులా తీసుకొని నేడు బిజెపి పార్టీ దుర్మార్గులు ఈ విధంగా ఉపయోగించుకోవడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రపంచమంతా జల్లెడ పట్టినా బిజెపిలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ లాంటి నేతలు దొరకరు అలాంటి గొప్ప నేతలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరు, ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే రోడ్డుపై తిరగలేరు, ఇప్పటికైనా తప్పును సరిదిద్దుకొని సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి చార్జ్ షీట్ విషయంలో పున పరిశీలన చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం సోనియా రాహుల్ గాంధీ గారికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మైన మేమంతా అండగా ఉంటాం. ఈ కేసు విషయంలో మా నేతలు సచ్చీలతను నిరూపించుకుంటారు, నీళ్లు అంటే ఏవో పాలు అంటే ఏవో ప్రజలందరికీ తెలుసు, బిజెపి నేతల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారు ఇప్పటికైనా బిజెపి తమ బుద్ధి మార్చుకోకపోతే మా నిరసనలను దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ వైద్యుల అంజన్ కుమార్ గడ్డం విలాస్ రెడ్డి బానోతు శ్రవణ్ నాయక్ కొరివి అరుణ్ కుమార్ సమద్ నవాబ్ మల్యాల సుజిత్ కుమార్ ఆకారపు భాస్కర్ రెడ్డి మల్లికార్జున రాజేందర్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి దన్నా సింగ్ బొబ్బిలి విట్టర్ నిహాల్ వంగల విద్యాసాగర్ కర్ర రాజశేఖర్ అహ్మద్ అలీ చర్ల పద్మ ఎస్ఏ మోసిన్ కుర్ర పోచయ్య దిండిగాల మధు మాదాసు శ్రీనివాస్ మూల జైపాల్ మేకల నరసయ్య సలీముద్దీన్ మేకల నరసయ్య ఉమాపతి పెద్ది గారి తిరుపతి బొమ్మ రాతి సాయి కృష్ణ కోడూరు రవీందర్ గౌడ్ ముక్కా భాస్కర్ కుంభాల రాజకుమార్ పెద్ద కుమార్ ఎలగందుల మల్లేశం జూపాక సుదర్శన్ ముస్తాక్ షబానా నెల్లి నరేష్ దండి రవీందర్ కమరుద్దీన్ అబ్దుల్ బారి సోహెల్ ఎర్ర శ్రీనివాస్ శ్రీరాముల రమేష్ శ్యాంసుందర్ రెడ్డి సోహెల్ లాయిక్ పొన్నం మధు చోటు మిరాజ్ డాన్ హస్త పురం తిరుమల ములకల కవిత కొట్టకుల ప్రభాకర్ అనారాసు కుమార్ తంగేళ్ల కిరణ్ శ్రీగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్**
**- జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలి**
**- ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**
**- ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలి**
**- టి.డయాగ్నస్టిక్ , టి.హబ్ సెంటర్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**- సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ కమిషనర్**



సిరిసిల,ఏప్రిల్16,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. బుదవారం ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది మరియు మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరాలకు అనుగుణంగా స్పెషలిస్ట్ డాక్టర్లను ఎప్పటికప్పుడు నియమించుకోవాలని, ప్రతి వ్యాధికి సంబంధించి అవసరమైన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని, అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న డ్రగ్స్ వివరాలపై వైద్య సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న డ్రగ్స్ ను మాత్రమే రోగులకు ప్రిస్క్రైబ్ చేయాలని, రోగులు అనవసరంగా బయట ప్రైవేటుగా మందులు కొనాల్సిన అవసరం రావద్దని సంచాలకులు తెలిపారు. డ్రగ్స్ స్టాక్ వివరాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, డా. లక్ష్మీ నారాయణ, డా. పెంచలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు ,వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ....**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతిరాంపూర్, కట్టరాంపూర్ సెక్టార్ లోని త్రివేణి గోదావరి , ఆదర్శ ధరణి ఐసిడిఎస్ , మెప్మా లఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషన్ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు . అందువల్ల ఊర్లో ఇంటి వద్ద పండించిన కూరగాయలను తల్లులు , గర్భిణీలకు అందించాలని సూచించారు. ఆహారపు అలవాట్ల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తులు బరువులు పరీక్షించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు.పిల్లల వయసుకు తగినబరువు,ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం , బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని , పుట్టిన గంటలోపు మురుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించివివరించారు. పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, బిసి సతీష్ ,మెప్మా సీఈవో అంజలి, బిజెపి ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ మాసం గణేష్ , ఆర్ పి రమాదేవి అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**- బొప్పాపూర్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక)రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ లోని ఏఎంసీలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు బుధవారం ఏర్పాటు చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. సరైన తేమ శాతంతో ధాన్యాన్ని నిర్వాహకులు సేకరిస్తారని వివరించారు. కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని, డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో మొత్తం 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులకు ఐకెపి వారు ఉత్తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. మిల్లర్లు ధాన్యం సేకరించకపోతే సమీపంలోని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి అఫ్జలి బేగం, డీఆర్డీఓ శేషాద్రి, తహసిల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పాలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చెర్మెన్ మదం వినోద్ యాదవ్..



భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16 ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి ,భీమారం మండంలోని దమ్మన్నపేట, మోత్కరావుపేట, గోవిందారం, వెంకట్రావుపేట,ఒడ్యాడ్ కాచారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చెర్మెన్ మాదం వినోద్ మరియు మేడిపెల్లి మండల అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మరియు ఏఈఓ మంజుల, సీసీ రాజేశ్వరి,ఎపిఓ రత్నాకర్,అశోక్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులు పండిచిన పంటలను దాలరుళ వద్ద అమ్ముకొని మొసపోవద్దని ప్రభుత్వ కేంద్రాలను ధాన్యం అమ్మకానికి ఉపయోగించుకోవాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏదురైన మా దృష్టికి తీసుకోవచ్చిన ఎడల ఆ సమస్యను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేస్తు పరిష్కరించే దిశగా మేము ముందుంటామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, సురకంటి రాజిరెడ్డి,అయిత మోహన్,మొబిన్, మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఎండి సయ్యద్,సాయిని గంగారెడ్డి,రాఘవ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్,రాజేష్,గంగాధర్, ఆనంద్,అజేయ్,సాగర్,లజర్,రాజన్న,జలందర్ రెడ్డి,లింగారెడ్డి,రైతులు,మహిళలు, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూ త్ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు..

# కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలి

**- క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**

సిరిసిల్ల, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక)కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ అన్నారు. బుధవారం క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూ సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ అభివృద్ధి పనులలో పెండింగ్ భూ సేకరణ పరిహారం చెల్లింపుల స్థితి గతుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ మాట్లాడుతూ, మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు 151 కిలో మీటర్ల రైల్వే లైన్ అభివృద్ధి పనులు భాగంగా భూ సేకరణ పెండింగ్ పరిహార చెల్లింపు సంబంధిత లబ్ధిదారులకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సిద్దిపేట, మెదక్ ,కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలను సికింద్రాబాద్ రైల్వే లైన్ కలపడం వల్ల పారిశ్రామికంగా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మనోహరాబాద్ నుంచి గజ్వేల్ వరకు 32 కిలోమీటర్లు, గజ్వేల్ నుంచి సిద్దిపేట వరకు 40 కిలోమీటర్లు, సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు 40.80 కిలోమీటర్లు, సిరిసిల్ల నుంచి కొత్తపల్లి వరకు 39 కిలోమీటర్ల 4 దశలలో పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం రెండవ దశ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ పనులు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి భూసేకరణ పూర్తి చేసి రైల్వే కు అప్పగించాలని అన్నారు. పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని, దీనికి సంబంధించి 386.21 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా 342.46 హెక్టర్ల భూమి సేకరించి రైలర్వే శాఖకు బదిలీ చేశామని అన్నారు. పెండింగ్ ఉన్న 43.42 హెక్టార్ల భూ సేకరణలో భాగంగా రిజర్వ్ ఫారెస్ట్ 15.21 హెక్టార్లను రైల్వే శాఖకు అప్పగించమని దాని బదులు అటవీ శాఖకు కొనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో 38 ఎకరాల ఐదు గుంటల భూమి అందించమని



అన్నారు. పెండింగ్ భూసేకరణ చేసేందుకు 68 కోట్ల 80 లక్షలు పీడీ అకౌంట్ లో జమ అయ్యాయని, భూ నిర్వాసితులకు పరిహార చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం వేసి చూస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ హనుమంతు కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీకాంత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ ఆలం ని మర్యాదపూర్వకంగా కలిసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:కరీంనగర్ లో శాంతిభద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపిఎస్, ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 21న జరిగే నేషనల్ సెమినార్ కి సంబంధించిన బ్రోచెర్ ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ మరియు అధ్యాపకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సు విద్యా మరియు పరిశోధనా రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాల గురించి ఒక రోజు సెమినార్ నిర్వహించబడుతుంది ఈ సెమినార్లో వివిధ రాష్ట్రాల నుండి డిగ్రీ మరియు యూనివర్సిటీ స్థాయి అధ్యాపకులు పేపర్ ప్రెజెంటేషన్, ప్యానల్ డిస్కషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ జరుగుతుందని తెలియజేశారు. కృత్రిమ మేధస్సులో శిక్షణ ఇవ్వడానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ నుండి ప్రొఫెసర్ల బృందం కళాశాలకు విచ్చేయుచున్నారు. అంతే కాకుండా హంట్ మెట్రిక్ నుంచి సీఈఓ అయూబ్ షేక్ హాజరవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.. కూరపాటి రమేష్ పిలుపు.**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక)ఈరోజు సిరిసిల్ల పట్టణంలోని శివ నగర్ శివాలయం దేవాలయం లో జిల్లాలోని సి ఐ టి యు. అనుబంధ రంగాలు , యూనియన్ల ముఖ్య నాయకులతో వర్క్ షాప్ నిర్వహించారు లిఈ సందర్భంగా సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తుందన్నారులిబడా పెట్టుబడిదారులకు , కార్పొరేట్లకు కొమ్ముకాసే విధంగా కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలు , హక్కులను కాలరాస్తున్నదని మండిపడ్డారులికేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దుకై



దేశంలోని అన్ని జాతీయ , ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతుందని కార్మిక చట్టాలు , హక్కులను రక్షించుకోవడం కోసం జరుగుతున్న సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల , యూనియన్ల కార్మికులందరూ తప్పకుండా పాల్గొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారులిఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కోటంరాజు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి , కార్యదర్శి కోడం రమణ , ఉపాధ్యక్షులు మూషం రమేష్ , గుర్రం అశోక్ , అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ , మిట్టపల్లి రాజమల్లు , గీస బిక్షపతి , మల్యాల నర్సయ్య , సిరిమల్ల సత్యం , జిందం కమలాకర్ , పాల్గొన్నారు

## ట్రాక్టర్ బైక్ ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు..



హుజురాబాద్ ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలో ని ప్రధాన రహదారి పై, మొక్కజొన్న బస్తాల లోడుతో వెళుతున్న ట్రాక్టర్, బైకు ఢీకొన్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, జమ్మికుంట శాలవాడకు చెందిన పెడమండ్ల సుధాకర్, (42)హుజరాబాద్ నుండి జమ్మికుంటకు బైక్ పై వస్తుండగా మొక్కజొన్న లోడుతో జమ్మికుంటకు వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో పెరుమాండ్ల సుధాకర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే, అంబులెన్స్ లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది.

# ఇస్రో కి ఎంపికైన అశ్విని వివేకానంద సేవా సమితి సభ్యులు సన్మానం

**- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యంగ్ సైంటిస్ట్**

కొడిమ్యాల ఏప్రిల్ 16. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుండి ఇస్రోకి ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని కోలకాని అశ్విని ని స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో అశ్విని ని శాలువాతో సన్మానించి ప్రోత్సాహక బహుమతి అందించి అభినందించారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ. ఇస్రో యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో జాతీయస్థాయిలో 2019 నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ మన జిల్లా నుండి ఇంతవరకు ఎవరు ఎంపిక కాకుండా. ఈ సంవత్సరం మన జిల్లాలో కొడిమ్యాల మోడల్ స్కూల్ నుండి అశ్విని ఎంపిక కావడం అనేది మన జిల్లాకే గర్వకారణమని తెలిపాడు. మిగతా విద్యార్థులు కూడా ఈమెను ఆదర్శంగా తీసుకొని అన్నిట్లో ముందుండాలని కోరాడు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువిక-2025,యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని కొలకాని అశ్విని ఎంపికైనందుకు మన జిల్లాకు మన మండలానికి మన గ్రామానికి ఆదర్శ పాఠశాలకు ఎంతో గర్వకారణం అని దేశవ్యాప్తంగా ఇస్రోకు చెందిన ఎనిమిది పరిశోధన కేంద్రాలలో మే నెలలో పన్నెండు రోజుల పాటు అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారు.అశ్విని హైదరాబాద్ లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో జరిగే శిక్షణకు ఎంపికైంది.తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన పన్నెండు మంది విద్యార్థులలో అశ్విని ఒకరు.వివిధ రకాల అంశాలు,ఆన్లైన్ పోటీ మరియు చదువులో చూపిన ప్రతిభ ఆధారంగా అశ్విని ఈ కార్యక్రమానికి ఎంపికైంది.అశ్విని ఇస్రో యువిక కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ బి.లావణ్య మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్థిని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు మరియు ఆదర్శ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేసారు.(ఇస్రో యువిక కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన నేను ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది.ఇస్రో గూర్చి ప్రత్యక్షంగా



తెలుసుకునే అవకాశం లభించించినందుకు సంతోషంగా ఉంది.పాఠశాల ప్రిన్సిపల్ మేడం, సైన్స్ ఉపాధ్యాయులు, రమణ సర్ ప్రోత్సాహం వల్ల ఈ కార్యక్రమానికి ఎంపికయ్యాను.కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి,సభ్యులు నాంపల్లి రామచంద్రం,చెన్న దేవేందర్,రాజమౌళి,చుక్క శ్రీనివాస్,అడ్లగట్ట రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య,పాఠశాల ఉపాధ్యాయులు.సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేడీసీసీ చేర్మెన్ వేసిరెడ్డి దుర్గారెడ్డిని పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 16)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామం మనువాడ కేడీసీసీ చేర్మెన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, ఇటీవల స్పెయిన్ ఆపరేషన్ చేయించుకొని తమ స్వగృహంలో రెస్ట్ తీసునుటున్న విషయం తెలుకొని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుర్గా రెడ్డి స్వగృహానికి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.

# కర్రె నర్సయ్య కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం...



**- 50 కేజీల బియ్యం అందజేత..**
**- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 16.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మరణించగా,అట్టి విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించినారు. 20,000/-వేల రూపాయలు, అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం బుధవారం మృతుడి కుటుంబానికి వారి కుమారులు కర్రె శ్రీనివాస్, కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రింట్, ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి, మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, సలహాదారుడు లోకిని శ్రీనివాస్ ,సభ్యులు కెమెరామెన్ గంథం సుమన్, దూలం సురేష్ గౌడ్ ,కర్రె సతీష్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథి సిడిపిఓ వీరలక్ష్మి



గొల్లపల్లి ఎప్రిల్ 16(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం లోని తిరుమలాపూర్ అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్వాడ్ ప్రోగ్రాము లో ముఖ్య అతిథిగా మల్యాల సీడీపీఓ వీరలక్ష్మి మాట్లాడుతూ 1000 రోజుల ప్రాముఖ్యత ను తెలియచేస్తు గర్భిణీలు పౌష్టిక ఆహారం, చిరు ధన్యలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటలు చేయటం పట్ల అవగాహనా కల్పించారు మరియు ప్రసవ అనంతరం తల్లి పాలు వీలైనంత త్వరగా పట్టించటం పట్ల అవగాహనా కల్పించటం మరియు ఆరు నెలల పిల్లలకు అనుబంధ ఆహారం అవ్వటం పట్ల అవగాహనా కల్పించటం అదే విధంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తక్కువ బరువు గల పిల్లలకు 15రోజుల కు ఒక్క సారి ఫాలో ఆఫ్ గురించి అలాగే ఆరోగ్య పరీక్షల గురుంచి తల్లులకు అవగాహనా కల్పించటం .ఈ కార్యక్రమం లో సూపెర వైజర్ జానకి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ సామల రాజేశం ఏన్ మ్ ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్ లాల్ బీ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# వచ్చామా తిన్నామా పోయామా హుజురాబాద్ లేబర్ ఆఫీస్ పరిస్థితి

**- అమాయక ప్రజలు ఏమైతే మాకేంటి..**
**- ఆఫీస్ కి వచ్చి నిద్రపోతారు డిస్టర్బ్ చేయకండి..**
**- మ్యాకమల్ల అశోక్**







హుజురాబాద్ ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ లేబర్ ఆఫీసులో పనిచేసే ఆఫీసర్లు సుమారు 11 గంటలకు వస్తున్నారని మ్యకమల్ల అశోక్ ఆరోపించారు., ఒంటి గంటకే అన్నం, తినాలని సెటర్ వేసుకుంటున్నారన్నారు. మూడు గంటలకు అలా తెరిచినట్లు,, తెరిచి నాలుగు కాకముందే ఆఫీస్ మూసి తాళాలు వేసి వెళ్ళిపోతున్నారని తెలిపారు. లేబర్ ఆఫీస్ కి వచ్చిన ప్రజలు ఏమో ,, చెట్ల కింద ఎండకు చాలా అవస్థలు పడుతూన్నారన్నారు, వాళ్ళ సమస్యలకు సమాధానాలు చెప్పే వారు ఎవరూ లేకుండా ఏం చేయాలో, తెలియని స్థితిలో కార్మికులు బాధితులు, ఉంటున్నారన్నారు. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ చుట్టూ, చాలా రోజుల నుండి తిరుగుతూ, నిరుత్సాహం చెందుతున్నారన్నారు . ఈ సమస్యను సంబంధిత అధికారులు జిల్లా అధికారులు, తక్షణమే దీనిమీద చర్య తీసుకొని ప్రజల సమస్యలను అతి త్వరలో తీర్చాలని కోరుతూన్నారు. లేబర్ సమస్యలను పట్టించుకునే వారు లేరా, అనే బాధతో కుమిలిపోతున్నారన్నా రు.. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ లోని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ఈ అధికారులను వారు సమయపాలన పాటించకపోవడం తో పాటు వచ్చిన వారిపై సమాధానాలు చెప్పలేక దురుసుగా ప్రవర్తించడం చాలా బాధాకరం అని మండిపడ్డారు. ఆఫీస్ సెటర్ కింది కి వేసుకొని నిద్రించడం జరుగుతుంది, అన్నారు. కావున మా సమస్యలను పై అధికారులు పట్టించుకోని, విరిపై తక్షణ చర్యలు తీసుకొని, ప్రజలకు మేలు చేయాలని అశోక్ కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి 16)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామానికి చెందిన సారంపెల్లి దేవయ్య, కు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదం జరుగగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకోగ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సహకారం తో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఆదేశాల మేరకు సారంపెల్లి దేవయ్య, కు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది చెక్కును అందజేసినందుకు ఎమ్మెల్యే కి మరియు మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్' పథకం అమలులో తెలంగాణ కాంగ్రెస్ సర్కారు రికార్డ్

**- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:సీఎంఆర్ఎఫ్ గత బిఆర్ఎస్ సర్కారు ఐదేళ్లలో ఇచ్చింది 2,400 కోట్లు మాత్రమే కాగా, కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన 14 నెలల్లోనే రూ.905 కోట్ల మేర నిధులు విడుదల చేసి రికార్డు నెలకొల్పిందని 2025 ఫిబ్రవరి 23 నాటికి దాదాపు 2,09,500 నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సర్కారు వివిధ రూపాల్లో సాయం అందించిందని కరీంనగర్ పట్టణంలోని 30వ డివిజన్ మారుతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి పేర్కొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ కు చెందిన నిమ్మల రవీందర్, చందా లత అనీల్ పలు ఆరోగ్య సమస్యల చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కోసం సీఎం సహాయ నిధిని ఆశ్రయించగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ విడుదల చేసిన చెక్కులను రాష్ట్ర రవాణా %ు% బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి కాంగ్రెస్ నేతలు కూడల శిరీష్, మహమ్మద్ ఆమీర్, విట్టలు గుప్తా, కోల రమేష్ సమక్షంలో పంపిణీ చేశారు.

# గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి...



హుజురాబాద్ ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ అరుదైన గిన్నిస్ బుక్ లో దక్కింది వివరాలలోకి వెళితే డిసెంబర్ 1, 2024లో నిర్వహించిన పియానో వాయించడంలో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు ఇతనికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. కీబోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో ,కృషితో ఇటువంటివి సాధించవచ్చని చెప్పారు. జోయల్ మేక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి ఎప్రిల్ 16(తెలంగాణా పత్రిక)ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్ రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు కొక్కుల జలంధర్ , ఓరగంటితిరుపతి, కట్ట లక్ష్మణ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, నాయకులు రాపల్లి గంగన్న, వెంకటేష్ గౌడ్, తహసీల్దార్ వరందన్, వ్యవసాయ అధికారి కరుణ, ఆర్ఐ అనూష,ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, మార్కెట్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గంభీరావుపేట ఎస్ఐ ప్రేమానందంకు సన్మానం

**- శ్రీరామ టాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై ప్రేమానందం ను శ్రీరామ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకేను అందించి శాలువాతో సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో అక్కపెల్లి బాలయ్య కోటయ్య గారి సంతోష్ రెడ్డి గంట శ్రీనివాస్ చిట్టంపల్లి రాజు బరిగల అభిలాష్ గంట రమేష్ గంట రాజు పెద్దవేని రాజమల్లయ్య గ్యార దేవరాజు గంద్యడపు రాజు గంద్యడపు శంకర్ మాడుగుల సంజీవ్ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.**



వేములవాడ, ఏప్రిల్, 16, తెలంగాణ పత్రికపేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ పట్టణ అర్బన్,రూరల్ మండలాలకు చెందిన 82 లక్షల విలువగల 82 షాది ముబారక్, కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పేద ధనిక తేడా లేకుండా అందరికీ సన్న బియ్యం అందజేస్తుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తుంటే బిజెపి నాయకులు కేంద్రం ద్వారా ఇస్తున్నాం అని గొప్పలకు పోతున్నారన్నారు. కేంద్రం ద్వారా సన్న బియ్యం అందిస్తే ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని బిజెపి నాయకులను ప్రశ్నించారు.. గొప్పలు చెప్పడం మానీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగ ముందుకు పోతుందన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం..

**- 90 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది**
**- సన్న వడ్లకు రూ. 500 బోనస్ ను ప్రభుత్వం చెల్లిస్తోంది**
**- చొప్పదండి నియోజకవర్గం లో గుంట భూమి ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించాము**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16) గంగాధర మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యేఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము.యేసంగి సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగానే ప్రణాళిక చేసి సాగు నీటిని విడుదల చేసి గుంట భూమి కూడా ఎండిపోకుండా సాగునీరు అందించాము.తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది.ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న వడ్లకు రూ.500 చెల్లిస్తున్నాము.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేసంగి సీజన్లో భూమికి బరువైనన్ని వడ్లు వచ్చాయి. ఎన్నడూ లేని విధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తింది.ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి.ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావొద్దు, ఒంగోలు కేంద్రాలకు రైతును తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య ,రోమల రమేష్, దోమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి,రాజ గోపాల్ రెడ్డి ,కర్ర బాపు రెడ్డి, తోట సంధ్య ,రెండ్ల శ్రీనివాస్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత




ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈరోజు జగిత్యాల పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ఎమ్మెల్సీ కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగబోయే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై సభ విజయవంతం చేసి కెసిఆర్ ని తిరిగి మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా మన వంతు ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను గురించి నిలదీయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కవిత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు హామీలపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# తుడందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుర్రాల రవీందర్

కరీంనగర్ ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):గత కొన్ని సంవత్సరాలు గా తుడుం దెబ్బలో కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పదవులలో పని చేస్తూ ఆదివాసీ సమాజానికి సేవ చేస్తూ జాతిని చైతన్య పరుస్తూ నిమగ్నం అయ్యారు. జొడెన్ ఘాట్ లో నిర్వహించిన మహాసభలలో చివరి రోజు రాష్ట్ర కమిటీ పునర్ నిర్మాణంలో భాగంగా మా ఆదివాసీ ప్రజలు నన్ను ఆశీర్వదించి తుడందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుర్రాల రవీందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నానందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసాడు. ఇక ముందు కూడా నా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు.

# 17 నుండి 30 వరకు మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)17నుండి30 వరకు కామారెడ్డి జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన భూ భారతి కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలోని రైతు వేదిక లేదా ఇతర ప్రాంతాలలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు పాల్వంచ రైతు కేంద్రంలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాచారెడ్డి మండలం గజియా నాయక్ తాండా రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని, 19 న ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రైతు వేదికలో, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు నాగిరెడ్డిపేట రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21 నా పిట్లం మండల కేంద్రంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, పెద్ద కొడప్ గల్ రైతు వేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 22 న రామారెడ్డి లో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు రైతువేదికలో, బిక్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు, 23 న గాంధారి రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, సదాశివనగర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 24 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు మున్నూరు కాపు సంఘం, వీక్లీ మార్కెట్ కామారెడ్డి లో, తాడ్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు , రాజంపేట రైతువేదికలో 3.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 న జుక్కల్ రైతు వేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, బిచ్కుంద శాంతి మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, ఈ నెల 26 న బీబీపేట్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, దోమకొండ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 28 న నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మహమ్మద్నగర్ రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు, బాన్సువాడ రెడ్డి సంఘం లో మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు, 29 న డోంగ్లి తహసీల్దార్



కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, మద్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 వరకు, 30 న బిర్కూర్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, నసురుల్లబాద్ రైతువేదిక లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయని కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులకు 200 మందికి తక్కువ కాకుండా మండలంలోని ప్రజలు, రైతుల ను ఆహ్వానించాలని, ముఖ్యంగా ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు

# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ని పరామర్శించిన కేటీఆర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16కేటీఆర్ తో పాటు అర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,జాన్సన్ నాయక్,మన్నే గోవర్ధన్ రెడ్డి ,పలువురు నాయకులు షకీల్ కుటుంబాన్ని పరామర్శించారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు, తప్పిన ముప్పు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16నిజామాబాద్ నగరంలో పెను ప్రమాదం తప్పింది. నిర్మల్ జిల్లా బైంసాపట్టణానికి చెందిన ఓ కుటుంబం బెలోనా టీఎస్ 18 ఏ 0950నంబర్ గల కారు లో నిజామాబాద్ కు ఓ శుభకార్యంలోపాల్గొన్నందుకు వచ్చారు. కారు నిజామాబాద్ జిల్లా కేంద్రంరైల్వే స్టేషన్ వద్దకు రాగానే బ్రేక్ ఫెయిల్ అయింది. దాంతోకారు వేగాన్ని కంట్రోల్ చేసుకుంటూ ఎన్టీఆర్ చౌరస్తా వైపు వచ్చాడు. ఎన్టీఆర్ చౌరస్తా వద్దకు రాగానే కారు కంట్రోల్ కాకపోవటంతో చౌరస్తాలో గల గణపతి ఆలయం ప్రహరీ గోడను ఢీకొట్టి కారును ఆపుదామని అటువైపు వచ్చాడు. అదే సమయంలో రైల్వే కమాన్ నుండి కోర్టు చౌరస్తా వైపు యాక్టివా పై వెళ్తున్న సంజయ్ అనే యువకుడ్ని బలంగా ఢీ కొట్టి ఆగిపోయింది. ఈ ఘటనలో యాక్టివా నడుపుతున్న సంజయ్ కు గాయాలు కావటంతో 108 అంబులెన్స్ లో బాధితులని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో యాక్టివా పూర్తిగా దెబ్బతింది. నాలుగో టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన ఘటన పరిశీలించారు. అనంతరం బాధితుడి నుండి ఫిర్యాదు తీసుకొని కారు నడుపుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వ పథకాల విషయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

**- దర్పల్లి ఎంఆర్ బి.మాలతి.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేసి, అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని,ప్రభుత్వ పథకాల విషయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని దర్పల్లి మండల ఎంఆర్ బి.మాలతి ప్రజలకు సూచించారు. బుధవారం ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలలో మధ్యవర్థుల వల్ల కొంత అవినీతి జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుందని, ఇందులో భాగంగానే మధ్యవర్థులు ప్రభుత్వ పథకాలను డబ్బులతో కొనవచ్చని ధర్పల్లి మండలంలో మధ్యవర్తులు లబ్ధిదారులకు ఆశ చూపితే లబ్ధి దారులు ఆన్లైన్ సెంటర్లు, మీ సేవ సెంటర్ల చుట్టు తిరిగి మీ సమయాన్ని వృధా చేసుకోవద్దని అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డుకు సంబంధించి అప్లై చేయడం వృధా అంటూ మోసపోరితమైన మాటలు చెప్తూ లబ్ధిదారుల నుండి మధ్య వర్థులు తమకు సుమారు ఒక రేషన్ కార్డుకు రూ. 2000 చొప్పున డబ్బులు చెల్లెస్తే ఒకే రోజులో ఎలాంటి ఆన్లైన్ విధానం లేకుండానే రేషన్ కార్డు ఇప్పిస్తానని చెప్తూ కొంతమేరకు డబ్బులను మధ్య వర్థులు వసూలు చేస్తున్నట్లు మండల తాసిల్దార్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆన్లైన్ విధానాన్నే నమ్మాలని అధికారులు లబ్దిదారుల సర్వే నిర్వహించి ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా లబ్ధి దారులకు అధికారికంగా ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధి దారులకు అందేలా చూస్తామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే లబ్ధిదారులే నేరుగా మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలుఉన్నట్లయితే మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు రూపంలో ఇచ్చినట్లయితే సమస్యలను పరిశీలించి పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు అనవసరంగా మధ్యవర్తులను నమ్మ వద్దని,నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం చేపట్టే



ప్రతిష్టాత్మకమైన పథకాలకు సంబంధించి ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జాతీయస్థాయిలో బ్రాంజ్ మెడల్ సాధించిన ఉష్ క్రీడాకారుడిని అభినందించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16జాతీయస్థాయిలో 24 మార్చ్ నుండి 28 మార్చ్ 2025 వరకు జాతియ స్థాయిలో చత్తీస్ గడ్ రాష్ట్రంలో నిర్వహించినటువంటి ఉష్ క్రీడోత్సవాలలో నిర్వహించడం జరిగింది.ఇట్టి ఉష్ క్రీడల యందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా కు చెందినటువంటి ఎండి. తజ్ ముల్ హైమద్ ఏ. ఆర్. ఎస్. ఐ కుమారుడు ఎం.డి యాసిర్ అహ్మద్ పాల్గొనడం జరిగిందిఇట్టి క్రీడలలో యాసిర్ అహ్మద్ కి బ్రాంజ్ మెడల్ మరియు ప్రశంసా పత్రం లభ్యం అయింది.ఇట్టి బ్రాంజ్ మెడల్ మరియు ప్రశంసా పత్రంనిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. చేతుల ద్వారా ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని ఇదేవిధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా భారత దేశం నుండి ప్రాతినిధ్యం వంచి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నిజామాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కలిసి పువ్వుల మొక్కను అందించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 16 ఈ రోజు మంత్రి జూపల్లి నిజామాబాదు ని సందర్శించిన సందర్భంగా పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకముగా కలిశారు.నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐ.డి.ఓ.సి నందు నిజామాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పువ్వుల మొక్కను ఇచ్చి మర్యాద పూర్వకముగా కలిశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు....

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16 రాష్ట్ర ప్రభుత్వ పైలట్ ప్రాజెక్టు పథకంలో భాగంగా నందిపేట మండలంలోని మల్లారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ పేదల కలలను సాకారం చేస్తున్నదని ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు అన్నారు. పథకం అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మంగళవారం ఆయన మల్లారం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పలు గృహ నిర్మాణాలను పరిశీలించిన ఆయన, పనుల నాణ్యత మరియు పురోగతిపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ, "ఇల్లు లేని పేదల కలలు సాకారమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో ఎన్నో నిరుపేద కుటుంబాలు తమ ఇంటి కలను నిజం చేసుకుంటున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలి," అని పిలుపునిచ్చారు.అలాగే హౌ



సింగ్ శాఖ అధికారులతో సమావేశమై, ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారులకు తొందరగా మొదటి విడత బిల్లులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తవ్వాలన్నారు.

# అంచనూర్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఐకెపి సమాఖ్య ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం స్థానిక ఎమ్మార్వో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుకు మద్దతు ధర కల్పించుటకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈ కేంద్రాలను రైతులు ధాన్యాన్ని విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఐకెపి ఎపిఎం సమాఖ్య అధ్యక్షురాలు మాజీ జడ్పిటిసి తిరుమలగౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ గ్రామ పెద్దలు వ్యవసాయదారులు మహిళలు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ లీకైతే భయపడొద్దు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-16గ్యాస్ సిలిండర్ లీకైతే ఆందోళన చెందకుండా చిన్నచిట్కాలతో ప్రమాదం నుంచి బయటపడొచ్చని అగ్నిమాపక అధికారి నర్సింగ్ రావు పేర్కొన్నారు.అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని పలు అపార్ట్‌మెంట్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధు, ప్రశాంత్, సురేందర్, సూరజ్, కిరణ్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు గాలి కుంటి వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేసిన వెటర్నరీ సిబ్బంది

కామారెడ్డి, ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం కేంద్రంలోని 40 గొర్రెలకు బుధవారం గాలి కుంటి వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేసినట్లు పశు వైద్యాధికారి శివ ఒక ప్రకటనలో తెలిపారు ఈ ప్రత్యేక శిబిరంలో పశువులు ఆవులు గేదెలకు సైతం గాలుకుంటి వ్యాధి సుఖకుండా వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు శిబిరంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రతి అప్లికేషన్‌కు ఒక డెడ్‌లైన్

## భూ భారతి చట్టం మార్గదర్శకాలివే..!



**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 16,తెలంగాణ ప్రభుత్వం భూ భారతి చట్టం మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే.చట్టం అమలును గెజిట్ చేస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ జీవో నం 36,39లను జారీ చేశారు.అయితే ఈ పోర్టల్ ద్వారా చేసే ప్రతి అప్లికేషన్ కు గడువు విధించగా ఈ చట్టం అమల్లో ఉన్న అన్ని ప్రాంతాల్లో నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.**

**ఏడాదిలోపు సవరణలు**

భూ రికార్డుల్లో తప్పులు, వివరాలు లేకపోయినా ఏడాదిలోపు నిర్దేశించిన ఫీజు చెల్లించి ఆన్లైన్ ద్వారా సవరణలు కోరవచ్చు. ఇందుకోసం పాసు బుక్, టైటిల్ డీడ్స్,పహాణీలు లేదా రిజిస్టర్ డాక్యుమెంట్లతో పాటు దరఖాస్తుకు సంబంధించిన అఫిడవిట్ సమర్పించాలి. ఆర్డీవోలు,జిల్లా కలెక్టర్లు ఈ దరఖాస్తులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ఆర్డీవోల నిర్ణయంపై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయొచ్చు. కలెక్టర్ల నిర్ణయాలపై అభ్యంతరాలుంటే ట్రిబ్యునల్కు రీ అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. దీంతో సమస్య పరిష్కారానికి రెవెన్యూ వర్గాల నుంచి నోటీసు అందుతుంది.వీటిపై సెకండ్ పార్టీ వారం రోజుల్లోగా లిఖితపూర్వక అభ్యంతరాలు ఇవ్వాలి.లేదంటే సంబంధిత అధికారి చట్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారు.ఈ ఉత్తర్వులను భూభారతి పోర్టల్లో అందుబాటులో ఉంచనుండ గా నోటీసు జారీ చేసిన 60 రోజులలో ఈ ప్రక్రియ కంప్లీట్ చేయాల్సి ఉంటుంది.

**90 రోజుల లోనే పూర్తి చేయాలి**

భూమి రిజిస్ట్రేషన్తోపాటు మ్యుటేషన్ చేసుకునేందుకు ఈ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకునే వీలుంది.రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ స్లాట్ కేటాయిస్తారు. అనంతరం ఇరు పక్షాలు సంతకాలు చేసిన డాక్యుమెంట్లు,పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్స్ సమర్పించాలి.వీటి ఆధారంగా దరఖాస్తుదారుడు పేర్కొన్న వివరాలను పరిశీలించి అధికారి రిజిస్ట్రేషన్ చేస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే ఆ రికార్డును తహసీల్దార్ భూభారతిలోకి మారుస్తారు.

పాసు బుక్ కూడా వెంటనే జారీ చేస్తారు. అలాగే ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 9 లక్షలకు పైగా సాదా బైనామా దరఖాస్తులను క్లియర్ చేయనున్నారు.రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకుండా తెల్ల కాగితాలపై భూ యాజమాన్య హక్కులను మార్చు కున్నా వాటిని కూడా ఈ చట్టం ప్రకారం పరిష్కరించుకునే అవకాశం కల్పించారు.అయితే ఆ భూమి సీలింగ్,షెడ్యూల్డు ఏరియా,అసైన్డ్ చట్టాల పరిధిలో ఉండకూడదు. సాదాబైనామా కింద దరఖాస్తుదారునికి హక్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటే సర్టిఫికెట్ జారీ చేసి,వారం రోజుల్లో ఇరుపక్షాలకు పంపిస్తారు.ఆ తర్వాత భూభారతి చట్టం మార్గదర్శకాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేయనున్నారు.అయితే ఇదంతా 90 రోజుల్లోనే పూర్తి చేయాలి.

**నోటీసులు అందిన 7 రోజుల్లోగా**

వీలునామా లేదా వారసత్వంగా వచ్చే భూమి హక్కుల కోసం భూభారతి పోర్టల్లో అప్లై చేసుకోవచ్చు. వారసత్వ హక్కుల కోసం వారసులంతా అఫిడవిట్లు జత చేయాలి.అందరికీ తహసీల్దార్ నోటీసులు జారీ చేస్తారు. గ్రామపంచాయతీ,తహసీల్దార్ ఆఫీసు నోటీసు బోర్డుల్లో వీటిని ప్రదర్శిస్తారు. నోటీసులు అందిన 7 రోజుల్లోగా దరఖాస్తుదారుడు అన్ని డాక్యుమెంట్లు సమర్పించాలి. తహసీల్దార్ వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. అయితే ఈ ప్రక్రియ మొత్తం 30 రోజుల్లోగా జరగాలి.ఇక ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్,సీలింగ్,భూదాన్,1977 అసైన్డ్ చట్టం కింద ఇచ్చిన భూములు భూ భారతిలో అప్లై చేసుకోవచ్చు.ఇనాముల రద్దు చట్టం కింద ఓఆర్సీ,రక్షిత కౌలుదారు చట్టం కింద యాజమాన్య సర్టిఫికెట్లు,ఇండ్ల స్థలాల రూపంలో ఇచ్చిన భూముల మ్యుటేషన్ కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.ఇక కోర్టు ఆదేశాలు, లోక్అదాలత్ తీర్పులు,రెవెన్యూ కోర్టుల ఉత్తర్వులకు సంబంధించి కూడా ఇందులో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించగా ఈ ప్రక్రియ కూడా 30 రోజుల్లో పూర్తి చేయాలి.

**అప్పీల్లను 30 నుంచి 60 రోజుల్లోగా**

ఇక టైటిల్,కబ్జా,ఇతర సివిల్ అంశాల్లో ఎలాంటి అభ్యంతరాలున్నా సివిల్ కోర్టులకు వెళ్లి పరిష్కరించుకునే అవకాశాన్ని ఈ చట్టం కల్పించింది. తహసీల్దార్ల నిర్ణయాలపై ఆర్డీవోలకు,ఆర్డీవోల నిర్ణయాలపై కలెక్టర్లకు,కలెక్టర్ల నిర్ణయాలపై ట్రిబ్యునల్కు అప్పీల్ చేసుకోవచ్చు.ఈ అప్పీల్లను 30 నుంచి 60 రోజుల లోగా పరిష్కరించాలి. ఎవరైనా మోసపూరితంగా భూమిపై హక్కులు పొందారని భావిస్తే భూభారతి పోర్టల్లో ఫిర్యాదు చేసుకోవచ్చు. భూపరిపాలన ప్రధాన కమిషనర్ ( సి సి ఎల్ ఏ ) సుమోటోగా అనుమానాస్పద భూములపై విచారణ చేపట్టవచ్చు.రికార్డులు, డాక్యుమెంట్లు,సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం సదరు భూమిని వెనక్కు తీసుకునే వెసులుబాటును కల్పిస్తోంది ఈ చట్టం.

పోర్టల్ నిర్వహణ సీసీఎల్ఏ ఆదీనంలో

భూభారతి పోర్టల్ నిర్వహణ సి సి ఎల్ ఎ ఆదీనంలో ఉంటుంది.రికార్డుల తయారీ,వాటి నిర్వహణ,అప్డేషన్ లో సమయానుకులంగా మార్పు చేర్పులుంటాయి.ప్రభుత్వ అనుమతితోనే షెడ్యూల్ల మార్పు,ఆదేశాల జారీ, మార్గదర్శకాల రూపకల్పన అన్నీ సి సి ఎల్ ఏ పరిధిలోనే జరుగుతాయి. పేద రైతులకు ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సాయం అందుతుంది. ఎస్సీ,ఎస్టీ,మహిళలు, వికలాంగ రైతులకు మండల, జిల్లా లీగల్ అథారిటీల సహకారంతో ఈ సాయం అందించనున్నారు.భూభారతి పోర్టల్లో ఉన్న హక్కుల రికార్డు ఆధారంగా తహసీల్దార్లు తాత్కాలిక భూదార్ కార్డులు జారీ చేస్తారు.పోర్టల్లో పేరు నమోదైన ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు జారీ చేస్తారు. రాష్ట్రంలోని భూములన్నింటినీ సర్వే చేసి,ప్రతి భూమికి అక్షాంశ,రేఖాంశాల ఆధారంగా హద్దులు నిర్ణయించి ఈ కార్డులను జారీ చేస్తారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు భవిష్యత్తులో ప్రతి భూమికి యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ( యు ఐ ఎన్ ) ఇస్తారు.

**కొత్త పాస్ పుస్తకాలకోసం**

భూ యజమానులు కొత్త పాసు బుక్ ల కోసం ఈ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు.ఆ దరఖాస్తులను తహసీల్దార్ పరిశీలించి హక్కుల రికార్డులోని వివరాల ఆధారంగా పాసు పుస్తకం టైటిల్ డీడ్ జారీ చేస్తారు. భూభారతి పోర్టల్లో నమోదైన భూ యజమానులందరికీ తహసీల్దార్లు సుమోటోగా పాసు పుస్తకాలు ఇస్తారు. దేనికైనా నిర్దేశిత ఫీజు చెల్లించాలి.హక్కుల రికార్డులో నమోదైన భూములను ఎప్పుడైనా లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించుకోవచ్చు.

ఈ సర్వే ద్వారా నిర్ధారించిన మ్యాపు పాసుపుస్తకాల్లో కూడా ముద్రించాల్సి ఉంటుంది. పాసు పుస్తకాల్లో తప్పులుంటే వాటిని సరిచేసుకునేందుకు కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.



## కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో దక్కని ఊరట

### మే 15కు విచారణ వాయిదా

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 16:** తెలంగాణలో వివాదాస్పదంగా మారిన కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి నిరాశ ఎదురయింది.కేంద్ర సాధికార కమిటీ ( సి ఈ సి ) దాఖలు చేసిన నివేదిక ను ప్రతిస్పందనగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.అవి ప్రభుత్వ భూములు అని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏ సంబంధం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇదివరకే కౌంటర్ దాఖలు చేసింది.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై నేడు మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు స్టేటస్ కో కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్ పై తదుపరి విచారణ మే 15వ తేదీకి వాయిదా వేసింది.కంచ గచ్చిబౌలి భూములపై విచారణ సందర్భంగా జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను సమర్థించుకోవడానికి ప్రయత్నించడం కంటే పునరుద్ధరణ ప్రణాళికను చేస్తే ప్రయోజనం చేకూరుతుందని ధర్మాసనం నొక్కి చెప్పింది. సరైన,ఆమోదయోగ్యమైన ప్రణాళికను సమర్పించడంలో విఫలమైతే కొంతమంది అధికారులు తాత్కాలికంగా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ,కోర్టు తన వైఖరిని స్పష్టం చేసింది. బుల్డోజర్లను రంగంలోకి దింపి సుమారు 100 ఎకరాల భూమిలో చెట్లను తొలగించడం ముఖ్యమైన ఆందోళన అని ధర్మాసనం స్పష్టం చేసింది.400 ఎకరాలు భూములకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇటీవల విచారణ చేపట్టింది.పిటిషనర్ల తరపు వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం,అవి అటవీ భూములా,అందులో జంతువులు ఉన్నాయా అనే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన కోర్టు,తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఆ 400 ఎకరాల ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది.

# వాహనదారులకు కేంద్రం అన్‌లిమిటెడ్ ట్రావెల్ ఆఫర్..!

## ఏడాదికి మూడు వేల టోల్ ఫీజు..?



**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 16: రహదారులపై టోల్ వసూలును మరింతసులభతరం చేయడంలో భాగంగా కేంద్రప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు ఆలోచిస్తుంది.టోల్ చార్జీలలో సగటున 50శాతంవరకు రాయితీ కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు సమా చారం. అందులో భాగంగా రూ.3 వేలు చెల్లించి ఏడాది పాటు టోల్ రుసుం చెల్లించకుండా ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది.ఈ మొత్తాన్నిఒకేసారి చెల్లించిన కార్లు ఏడాది పాటు జాతీయ రహదా రులు, ఎక్స్‌ప్రెస్‌వేలతో పాటు రాష్ట్ర రహదారులపై కూడా ఎంచక్కా చక్కర్లు కొట్టవచ్చు.ఈ మొత్తాన్ని ఫాస్టాగ్ అకౌంట్ నుంచిచెల్లించాల్సి ఉంటుంది.అంతేకాదు,కాలపరిమితి ముగియనున్న టోల్ బూత్‌ల సంఖ్యను కూడా తగ్గించే యోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది.అయితే, దీనికి రోడ్డు,రహదారులు నిర్మించిన కాంట్రాక్టర్లు,సంస్థలతో ముందుగా చేసుకు న్న ఒప్పందాలుఈ పాలసీ అమలుకు అడ్డంకిగా మారే సూ చనలు కనిపిస్తున్నాయి. ఈఅడ్డంకి అధిగమించేందుకు సదరు సంస్థలు,ఏజెన్సీలతో కేంద్ర రోడ్డు,రవాణా మంత్రిత్వ శాఖాధికారులు రెండుసార్లు చర్చలు జరిపినట్టు సమాచారం.అంతేకాదు ఈ పథకం పరిధిలోకి రావాలని రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. మే 1 నుంచి శాటిలైట్ టోల్ సిస్టమ్ ఇకపై టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన కష్టాలు కూడా తీరనున్నాయి.టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మే 1 నుంచి శాటిలైట్ ఆధారిత టోల్ విధానాన్ని కేంద్రప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్నది. ఈ విధానాన్ని మొదట కొన్ని రూట్లలో అమలు చేయనున్నారు.**



## జిల్లాలో పలు రెస్టారెంట్లు, కన్ఫెక్షనరీ డ్రై ఫ్రూట్స్, మిఠాయి తయారీ కేంద్రాలపై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు

### పలు దుకాణలాకి నోటీసులు అందజేసిన అధికారులు

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:– బుధవారం జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లు, తినుబండారాల తయారీ కేంద్రాలు, మిఠాయిల డ్రై ఫ్రూట్స్ దుకాణాలలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక సోదాలు నిర్వహించింది. ఈ ఫుడ్ సేఫ్టీ సోదాల్లో భాగంగా పట్టణంలోని మయూరి హెూటల్, బంధన్ స్వీట్ షాప్, దత్తాత్రేయనగర్ లోని డ్రై ఫ్రూట్ హౌస్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన రెస్టారెంట్లలో వంట గది, రిఫ్రిజిరేటర్ లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. సుమారు పదివేల రూపాయల విలువ కలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర, ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్, కాలం చెల్లిన సాస్, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన పన్నీర్, పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించామన్నారు. పట్టణంలోని ఐఎఫ్ సి రెస్టారెంట్ నందు స్టోర్ రూమ్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో ఎలుకల విసర్జితాలతో కూడిన సుమారు 5000 రూపాయల విలువగల ముడి సరుకులను గుర్తించి హెూటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆ వస్తువులను ధ్వంసం చేసి, ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 ను పాటించనందుకు నోటీసులను జారీ చేశామన్నారు. దత్తాత్రేయనగర్ లో గల డ్రై ఫ్రూట్ హౌస్ లో తనిఖీ చేయగా నిర్వాహకులు ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అధిక మోతాదులో రంగులు కలిపినటువంటి ఆహార పదార్థాలను, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్ అయినటువంటి కార మురుకులు పచ్చి బటాని ఇతర అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే విధంగా హానికర ఆహార పదార్థాలను విక్రయించవద్దని, నాణ్యతా ప్రమాణాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ ఆహార నాణ్యత తనిఖీల్లో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీశిక, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# కలర్ ల్యాబ్ సురేష్ హత్య కేసులో నిందితుల అరెస్ట్

## మారుతి కారు,రెండు ద్విచక్ర వాహనములు, ఆరు సెల్ ఫోన్ లు స్వాధీనం

### హత్య చేసిన వారం లోపే నిందితులను పట్టుకున్న పోలీసులకు అభినందనలు - వివరాలు వెల్లడించిన-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 16:** నల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో గీతాంజలి అపార్ట్మెంట్‌లో గల మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ సురేశ్ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన జిల్లా పోలీసులు.వివరాలు వెల్లడించిన జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ మాట్లాడుతూ ఏప్రిల్ 11 తారీఖు శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటల సమయములో నల్లగొండ లోని రామగిరి లోని గీతాంజలి అపార్ట్మెంట్ లో యున్న మణికంఠ కలర్ ల్యాబ్ లో జరిగిన ఓ దారుణమైన హత్య కేసును మా పోలీసులు అత్యంత ప్రతిభతో ఛేదించి,నిందితులను అరెస్టు చేసి, వారి నుండి హత్యకు వాడిన వాహనాలను స్వాధీనం చేసుకున్నాము.వివరాల ప్రకారం రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ మాతరి వెంకటయ్య తన కూతురు సంసారం నాశనం కావడానికి కారణం తన అల్లుడి యొక్క అన్న అయిన గద్దపాటి సురేష్ అనే వ్యక్తి కారణము అని అభిప్రాయం ఏర్పరుచుకున్న మృతుని యొక్కతమ్ముని మామ,తమ్ముని భార్య గద్దపాటి

ఉమా మహేశ్వరి మృతుడిని హత్య చేయించేందుకు గతములో నేవీ లో పని చేసి రిటైర్డ్ అయిన స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన చిక్కు కిరణ్ కుమార్ (సి.కే కుమార్) అనే వ్యక్తికి,అతని తమ్ముడు ముషం జగదీష్ లకు సుపారి ఇచ్చిహత్య చేయించినారు.నిందితుల వివరాలు:ఏ 1– మాతరి వెంకటయ్య (66) రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నివాసము కొత్తపేట, హైదరాబాద్.ఏ 2– చిక్కు కిరణ్ కుమార్ (44) రిటైర్డ్ నేవీ ఎంప్లాయ్ ప్రస్తుతము స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీ, కొత్తపేట, హైదరాబాద్ నివాసము బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్.

ఏ3– ముషం జగదీష్(39)టైల్స్ వర్క్ నివాసము ఈదులూరు గ్రామము, కట్టంగూరు మండల్. ఏ 4–గద్దపాటి ఉమామహేశ్వరి (37) ఎంబిబిఎస్ డాక్టర్,నివాసము కొత్తపేట, హైదరాబాద్. హత్యచేయుటకు గల కారణము: 2017 లోపే 1– మాతరి వెంకటయ్య తన కుమార్తె అగు ఏ 4– గద్దపాటి ఉమా మహేశ్వరి ని నకిరేకల్ పట్టణానికి చెందిన గద్దపాటి నరేష్ అనే యువకుడితో 2017 లో వివాహం చేశాడు. కొన్నాళ్లవరకు సంసారం సజావుగా సాగినప్పటికీ,నరేష్ మరొక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్యను దూరంగా ఉంచడంతో ఆమెను శారీరకంగా మానసికంగా హింసకు గురి చేయడము వలన భార్యాభర్తల మధ్య వివాదాలు మొదలయ్యి కేసులు కోర్ట్ లలో నడుస్తున్నవి. ఈ విషయానికి కారణం గద్దపాటి నరేష్ యొక్క అన్నఅగు గద్దపాటి సురేష్ కారణం అని, అతను మరొక స్త్రీతో చాలా కాలము నుండి సాన్నిహిత్యంగా ఉంటూ తన భార్యకు ధూరంగా వుండేవాడు. అతడు తన తమ్ముడు నరేశ్ కూడ అక్రమ సంబంధము కొనసాగించుటకు



ప్రోత్సహిస్తున్నాడని, అతడిని ఏ విధంగానైనా తుద ముట్టించినట్లయితే తన అల్లునికి బుద్ధి వచ్చి తన కూతురుతో మంచిగా ఉంటాడన్న దురాలోచనతో పథకము ప్రకారము హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన "స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీ" కి చెందిన

ఏ 2– చిక్కు కిరణ్ కుమార్ ను సంప్రదించి అతని ద్వార నిఘా పెట్టించాడు. దర్యాప్తులో నరేష్ మరో మహిళతో సహజీవనం చేస్తూ ఒక పాపను కన్నాడని సమాచారం రాగా, ఈ తతంగానికి సురేషే ప్రోత్సాహకుడేనని నమ్మిన ఏ 1– వెంకటయ్య , అతని కూతురు ఏ 4– ఉమా మహేశ్వరి ఇద్దరు బలంగా నిర్ణయించుకుని అతన్ని హత్య చేయించాలని నిర్ణయించారు.

ఇట్టి విషయము లో ఇరువురూ ఏ 2– కిరణ్ కుమార్ కు చెప్పగా అంధుకు తాను నేను గతములో నేవీ లో కమ్యునికేషన్ వింగ్ లో పని చేసినానని, ఆధారాలు ధొరక్కుండా హత్య ఏ విధంగా చేయాలో తనకు బాగా తెలుసునని తాను (15) లక్షలు రూపాయలు ఇస్తే హత్య చేస్తానని ఒప్పంధము కుదుర్చుకున్నాడు. అంధులో భాగంగా (2) లక్షల రూపాయలు అడ్వాన్స్ ముట్ట చెప్పినారు.తన పథకములో బాగంగా ఏ 2– చిక్కు కిరణ్ కుమార్ ఒక నెల క్రితం తన బంధువు అయిన ఏ 3– ముషం జగదీష్‌ను చేరదీసి అతనికి 3 లక్షలు పారితోషికంగా ఇస్తానని ఆశ చూపించి హత్యలో భాగస్వామిగా చేసుకున్నాడు.నెల రోజుల నుండి నల్లగొండ లో తిరుగుచూ గద్దపాటి సురేష్ కదలికలపై హత్య గురించి రెక్కీనిర్వహించినాడు.

**హత్య ఎలా జరిగింది..:**

ఏ 2– కిరణ్ కుమార్ హైదరాబాద్‌లో హత్యకు కావలసిన వస్తువులు (చాకులు, మాస్కులు, టోపీలు, గ్లౌస్ లు ) సిద్ధం చేసుకుని కారులో బయలుదేరి నల్గొండకు వచ్చు మార్గ మధ్యములో చెరువుగట్టు సమీపములో అప్పటికే అక్కడికి వేచి చూస్తున్న ఏ 3– జగదీష్‌తో కలిసిన వారు ఇద్దరూ రాత్రి 10:20 గంటలకు నల్లగొండ రామగిరి సెంటర్ లో గల మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ వద్దకు చేరుకొని ముందుగా వేసుకున్న పథకములో బాగంగా మృతుడు గద్దపాటి సురేశ్ షాపు వెనుక అప్పటికే పెట్టి ఉంచిన ద్విచక్ర వాహనము తీసుకుని మృతుని షాపు వద్దకు వచ్చి తమకు ఫోటోలు ప్రింట్ కావాలని అడుగగా అతడు రాత్రి అయినధి. రేపు ఉదయము రమ్మని అనగా అర్జెంట్ గా కావాలని మాటల్లో పెట్టి మృతుడు పనిలో నిమగ్నము అయ్యి ఉండగా అధే అధునుగా బావించి అతనిపై కత్తులతో దాడి చేసి గొంతు కోసి, వీపు బాగములో, కడుపులో విచక్షణా రహితంగా పొడిచి ధారుణంగా హత్య చేసినారు.హత్య అనంతరం వారు బైక్ పై చెరువుగట్టు కు వెళ్ళి రక్తం అంటిన బట్టలు, కత్తులు కారులో పెట్టుకొని ముసి వాగు సమీపములో చెట్ల పొదలలో విసిరి వేసి హైదరాబాదు పారిపోయినారు. పై నేరస్తులు ఏ 1–ఏ 4 లను బుధవారం అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరిచారు.

**నేరస్థుల వద్ద నుండిస్వాధీనము:**

మారుతి జెన్ కారు,రెండు ద్విచక్ర వాహనములు, ఆరు సెల్ ఫోన్ లు స్వాధీనం.ఇట్టి కేసును నల్లగొండ డీఎస్పీ కే.శివరాం రెడ్డి ఆద్వర్యములో నల్లగొండ 2 టౌన్ సీఐ ఎస్.రాఘవరావు,శాలిగౌరారం సీఐ కే.కొండల్ రెడ్డి,నల్లగొండ 1 టౌన్ సీఐ ఏ.రాజశేకర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు,సైదాబాబు,విష్ణుమూర్తి,సాయిప్రశాంత్,సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి కేసును చాకచక్కంగా చేదించారు.వీరిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అబినందించినారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# మైనర్లకు వాహనాలు ఇస్తే జైలు మరియు వాహన రిజిస్ట్రేషన్ రద్దు

**- నిజామాబాద్ సీ.పీ పి.సాయి చైతన్య వెల్లడి..**
**- ఇక నుండి రోజు జిల్లా లో మైనర్ స్పెషల్ డ్రైవ్...**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 16నిజామాబాద్ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటివరకు మైనర్లు వాహనాలు నడుతూ పట్టుబడితే, పోలీసు వారే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు వేసేవారు, మైనర్ డ్రైవింగ్ ను అరికట్టేందుకు, ఇకపై మైనర్లు వాహనం తీసుకుని రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపినారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుచన్నవి, ఇకముందు నుండి ఎవరైనా మైనర్ డ్రైవింగ్ చేస్తు దొరికితే,అట్టి మైనర్ ను మరియు తల్లిదండ్రులు లేదా యజమాని ఎవరైనా ఎంవి ఆక్ట్-2019 అమెడ్మెంట్ సెక్షను 199-ఏ ప్రకారము, సంబంధిత కోర్టులలో హాజరుపరచబడును, వాహన యజమానికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 25 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతారు.మైనర్ల పట్టుబడిన వారికి 25 సంవత్సారాల వయస్సు నిండినంత వరకు డ్రైవింగ్ లైసెన్స్ కు అర్హుడు కాదు మరియు అట్టి వాహనం యొక్క రిజిస్ట్రేషను 1 సంవత్సారం వరకు రద్దు చేస్తామని తెలిపారు.కావున ఎవరు కూడా మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తెలియజేస్తున్నాము అని తెలిపారు.

# బోధన్ కోర్టు ఆవరణలో ఆకతాయి వీరంగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-16 బోధన్ పట్టణంలోని కోర్టు ఆవరణలో ఓ ఆకతాయి వీరంగం చేశాడు. అనంతరం అతడిని పట్టణ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బీటీనగర్ కాలనీకి చెందిన యువకుడు మద్యం మత్తులో కోర్టులోకి ప్రవేశించాడు. అక్కడ ఉన్న కక్షిదారులు, కోర్టు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. దీంతో సమాచారం అందుకున్న సీఐ వెంకటనారాయణ కోర్టుకు చేరుకుని ఆకతాయిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ కు తరలించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి



కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి లక్ష్మీరాజగౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం కార్యాలయ సిబ్బంది సాధారణ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. సమావేశంలో వడ్లకొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు జరగకుండా తగిన సామాగ్రి సమకూర్చాలని తీర్మానించడం జరిగింది. అలాగే గడచిన మూడు నెలల్లో మార్కెట్ కమిటీ యొక్క ఆదాయవ్యయాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. అలాగే గ్రేడ్3 సెక్రెటరీగా పనిచేస్తూ మృతి చెందిన నర్సింలు గారికి మౌనం వహించి సంతాపం తెలియడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకురి బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లు వలిపిశెట్టి లక్ష్మీరాజం, అవుసుల బ్రహ్మం, నూనవత్ గణేష్ నాయక్, దోమకొండ శ్రీనివాస్, మక్బూల్, రాజలింగం, కొత్త అరవింద్, జ్యోతిరెడ్డి, భూమయ్య, సుదర్శన్ రావు, జిల్లెల భూపతి రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి జూపల్లి

**- ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలి**
**- తాగునీటి సరఫరా, సన్న బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి**
**- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక**
**- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి**
**- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి లిప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం పాల్గొన్న ఎమ్మెల్యేలు**



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 16:ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ,తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు.వ్యవసాయం, తాగునీటి సరఫరా, మార్కెటింగ్, పౌర సరఫరాలు, హౌసింగ్, భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు. ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలలో, ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని, తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కగా పర్యవేక్షిస్తూ, సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తికి ప్రతీరోజూ కనీసం వంద లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 150 లీటర్ల చొప్పున నీటి సరఫరా జరగాలన్నారు. ఆర్మూర్ పట్టణానికి అమృత్ పథకం కింద 43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, రోడ్డు నిర్మాణాలు, మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, నిజామాబాద్ జిల్లా నుండి ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. కాగా, జిల్లాలో యాసంగిలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా కాగా, వాటిలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. మొత్తం 690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే 426 కేంద్రాల ద్వారా రూ. 562 కోట్ల విలువ చేసే 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు.కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా ఇళ్ళను నిర్మింపజేసి, ఆ తరువాత బిల్లులను మహిళా సంఘాలకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, మండల, గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా రెండు రోజుల్లోపు వాటిని అందించాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ పక్షం రోజుల్లో మంజూరీలు తెలిపేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా ఇంటింటి సర్వే ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్

# సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 16:ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న, ఆయన ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉ న్నాయంటూ అడిగారు. ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, మీ లాంటి ఉమ్మడి కుటుంబాలను చూడటం, మీతో కలిసి భోజనం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కుటుంబాల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్మద్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, ఇతర, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# పిల్లలకుప్రేమను పంచినట్లే కష్టాన్ని కూడా పంచండి

**- లెక్చరర్ ఉమాశేషారావు**

కామారెడ్డి ,ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నిజజీవితం అంటే రెండున్నర గంటల సినిమా కాదు.అన్నీ మారిపోయి శుభం కార్డు పడ డానికి ఒకసారి 45 ఏళ్ల వయ సున్న ఒకామె కోర్టు మెట్లు ఎ క్కింది.జడ్జిగారి ముందు ఆమె ఇలా విన్నవించుకుంది మావా రికి ఆరోగ్యం బాగాలేదు.మాకు ఒక పాప ఉంది. నేను అందరి ఇళ్లలో పనిచేసి తెచ్చిన డబ్బు తో కుటుంబాన్ని పోషిస్తున్నా ను. అందరినీ అడుక్కుని ఎలా గోలా నా కూతురికి మంచి చ దువు చెప్పించాను.మా అమ్మా యిని ఎటువంటి కష్టంతెలియ కుండా పెంచాను. అమ్మాయి కూడా బాగా చదివి ఉద్యోగం సంపాదించుకుంది. ఇక మా కష్టాలు తీరాయి అనుకునే లో పు అమ్మాయి కనిపించకుం డా పోయింది. ఎవరైనా మాయ మాటలు చెప్పి మోసంచేసి ఎత్తుకుపోయారేమోఅని చె ప్పింది.జడ్జిగారు ఆ విషయం గురించి పూర్తిగా విచారించగా, ఆ రోజు వాళ్ళ అమ్మాయి కోర్టు కు వచ్చింది.బోనులో ఎదురె దురుగా తల్లి కూతుర్లు. ఆ అమ్మాయి కళ్ళలో ఏమాత్రం ప్రేమ కనిపించలేదు. తప్పు చేశానన్న పశ్చాత్తాపమూ లేదు.ఆ అమ్మాయినన్ను ఎ వరూ మోసంచేయలేదు.నన్ను ఎవరూ ఎత్తుకుని పోలేదు. నేను మేజర్ ని.నాకు నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను. అనిచెప్పింది.ఇంట్లో వాళ్లకు ఒక్కమాటైనా చెప్పాలి కదా అని అడగాలని అనుకున్నా, కోర్టులో ఇలాంటి సంభాషణలు ఉండరాదు. కనుక ఒక గంట సేపు తల్లి కూతుర్లు మాట్లా డు కోవలసిందిగా జడ్జిగారు తీర్పు ఇచ్చారు.జడ్జిగారి ఆశ ఏంటం టే ఒకవేళ ఆ తల్లీకూతుళ్ళు కలిసి మాట్లాడుకుంటే, ఆ తల్లి కష్టాన్ని కూతురు అర్థం చేసు కుంటుందని, గతాన్ని తలచి ఆమె మారుతుందేమో అని.ఆయనకూ మనసు ఉంది కదా.అందుకే ఆలోచించి అలా చెప్పారు.ఒక గంట తరువాత మళ్ళీ వచ్చిన తల్లి కూతుర్లు ఎదురుగా నిలబడ్డారు. కానీ, ఎటువంటి మేజిక్కూ జరగ లేదు.అమ్మ ఒక నిశ్చయానికి వచ్చి, ఇక అమ్మాయి ఇష్టం అండీ... తను సంతోషంగా ఉంటే మాకు అంతే చాలు. ఒక్కమాట వాళ్ళ నాన్నతో వెళ్ళొస్తానని చెప్పమనండి. ఆయనకు ఆ పిల్లంటే ప్రాణం అని తల్లి చెప్పింది.వాళ్ళనాన్న ఎక్కడఅని అడగగా.అతను ఒక మూలన కూర్చుని ఇవన్నీ గమనించి కన్నీరు పెట్టుకుంటు న్నాడు.అతనువికలాంగుడు అతనిని ఒకరు ఆసరాగా పట్టు కుని ఉన్నారు.అయినా ఏమా త్రంమనసుకరగనిఆఅమ్మాయి ఇక నేను వెళ్లొచ్చా అని అడిగి బయట తన భర్తవేచిచూస్తున్న కార్ ఎక్కి వెళ్లిపోయింది.ఆ అమ్మాయిని శిక్షించడానికి కోర్టుకి అధికారం లేదు. 'ఆర్డర్ వేసి ఇవి ఆచరించి తీరాలి' అని చెప్పడానికి ఇంకా చట్టా లు రాలేదు.జడ్జిగారు ఆ అమ్మ ను ఉద్దేశించి.ఇప్పుడెలా వెళతారు?అని అడిగితే... "బస్టాండ్ లో నలుగురి దగ్గర అడుక్కునిమాఊరువెళ్ళిపోతాం. అక్కడ మళ్ళీ ఇళ్లలో పనిచేసుకుని మా బతుకులు ఈడ్చేస్తాం." అని అంటుంటే అక్కడ అందరి కళ్ళలో కన్నీ ళ్లు.కోర్టు నుండి బయటకు వచ్చిన జడ్జిగారు ఆమెకు వెయ్యి రూపాయలు ఇవ్వగా, అక్కడ ఉ న్నవారంతా తోచిన సాయంచేసిపంపారు.సినిమాల్లో లాగా నిజ జీవితాల్లో మా ర్పులు ఉండవు.తప్పు చేశా మేమో అనే పశ్చాతాపం ఉం డదు. చట్టం కూడా కొన్నిసార్లు మౌనంగా చూస్తూ ఉండాలి అంతే.మన పిల్లలకు మన కష్టం తెలియకుండా పెంచాలి అని అనుకోవడమే పొరపా టు.ప్రేమను పంచినట్టే కష్టాన్ని కూడా పంచండి. అప్పుడైనా కాస్తంత మానవత్వంతో మను షులుగా మిగిలి ఉంటారు. లేక పోతే మానవత్వాన్ని మరిచి పోయి, ప్రేమగా పెంచిన తల్లి దండ్రుల్ని నిర్దాక్షిణ్యంగా గాలి కొదిలేసి తమదారిన తాము వెళ్ళిపోతారు.

## ఔదార్యం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్



కల్లూరు ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు లు ఇద్దరు వారి ఔదార్యాన్ని చాటుకున్నారు వివరాల ఇలా ఉన్నాయి : యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బీరవల్లి అజయ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయము పాఠకులకు విధితమే అందులో భాగంగా విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు వీరు ఇద్దరూ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ, 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం వారి నివాస గృహమైనటువంటి యర్రబోయినపల్లి గ్రామంలో అందజేశారు అందుకుగాను బీరవల్లి బ్రదర్స్ కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో టి వి ఎల్ నరసింహారావు బీరవల్లి వెంకటనారాయణ వాడపల్లి లాలు కె వెంకటేశ్వర్లు బీరవల్లి సాయినారాయణ బీరవల్లి బాబు తాళ్ల నారాయణ బీరవల్లి ప్రభాకర్ కొండా శ్రీను బీరవల్లి దినాకర్ వేము నారాయణ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెల్దుర్తి మండల వ్యాప్తంగా గాలి కుంట వ్యాధి నివారణ టీకా పంపిణీ ప్రారంభం





వెల్దుర్తి, ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా బుధవారం నుండి గాలి కుంట వ్యాధి నివారణ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు వెటర్నరీ డాక్టర్ రేఖ రసజ్ఞ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నెలరోజుల పాటు గాలికుంట వ్యాధి నివారణ టీక పంపిణీ చేస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా 7332 పశువులు ఉన్నాయని వాటికి ఉచితంగా టీకా పంపిణీ చేస్తున్నమన్నారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలికుంట వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారుఈ కార్యక్రమంలో ఫజల్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు....

నంగునూరు, ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక):ఈ నెల 17న భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం శ్రీసాయి బాలాజీ ఫంక్షన్ హాల్ (సిద్దన్నపేట ఎక్స్ రోడ్) నంగునూరు లో మధ్యాహ్నం ఒంటిగంట రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొంటురన్నారు. భూభారతి చట్టంలోని కీలక అంశాలపై చర్చ జరుగుతోందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, రైతులు అందరూ పాల్గొనాలని కోరారు.

## భారీగా పలికిన రాములోడి హుండీ ఆదాయం

తెలంగాణ పత్రికనాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలంలోని సిరిసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీరామనవమి నుంచి వారం రోజుల పాటు సాగే ఉత్సవాలకి అధిక సంఖ్యలో భక్తులు సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుండి వచ్చిన భక్తులు హుండీ లో వేసిన కానుకలను బుధవారం రోజున అధికారులతో భారీ బందోస్తుల మధ్యలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 5వ తారీఖు నుండి ఏప్రిల్ 15వ తారీకు వరకు సీతారాముడి ఉత్సవాలకు అత్యధిక సంఖ్యలో భక్తులు ఎక్కువ సీతారామచంద్రస్వామి దర్శించుకోవడం వల్ల ఈసారి హుండీ ఆదాయం 12 లక్షల 67 వేల 915 రూపాయలు, మిశ్రమ వెండి 400గ్రాములు వచ్చినట్టు అధికారులు,ఈవో స్వర్ణం ఆంజనేయులు, ఆలయ చైర్మన్ రామ్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రామ్ శర్మ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో రెండో భద్రాద్రి పేరుగాల్సిన శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రాన్ని కి భక్తులు అధిక సంఖ్యలో సీతారామచంద్రస్వామి దర్శించుకున్నారు.గత సంవత్సరం భక్తులు తక్కువ రావటం వల్ల హుండీ ఆదాయం 8, లక్షల 26 వేల 978 రూపాయలు రావడం జరిగింది. ఈసారి భక్తులు అధిక సంఖ్యలో శ్రీరాముని దర్శించుకోవడం వల్ల రావడం విశేషం అని ఆలయ చైర్మన్ దేరం రామ్ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ నాగర్ కర్నూల్ డివిజన్ పరిశీలకురాలు వీణధరి, ఎమ్మార్వో సునీత,ఎస్ఐ శంషాధీన్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరసింహ, అర్చకులు రామ్ శర్మ ఆయా సేవా కమిటీ సభ్యులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 2023గ్రీన్ హైవేస్ కేటగిరిలో రజత పథకాన్ని అందుకున్న డెక్కన్ టోల్వేస్ లిమిటెడ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 16: కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలోని ఎన్ఎచ్ -65 లోని మహారాష్ట్ర/కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి విభాగానికి రాయితీదారుగా ఉన్న డెక్కన్ టోల్వేస్ లిమిటెడ్ (డీటీల్) 2023 సంవత్సరానికి గ్రీన్ హైవేస్ కేటగిరీలో రజత అవార్డును గెలుచుకుంది రహదారి నిర్మాణం మరియు నిర్వహణ ప్రక్రియలో వాటాదారులను గుర్తించి ప్రోత్సహించడానికి రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ( మోర్త్ ) చేపట్టిన ఎన్ హెచ్ఎఐ ఒక చొరవ వాటాదారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని సృష్టించడం మరియు రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాణించడాన్ని ప్రోత్సహించడం ఈ అవార్డుల లక్ష్యం ఈ అవార్డును 2025 ఏప్రిల్ 15న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ప్రదానం చేశారు ప్రాజెక్ట్ హైవే వెంబడి పచ్చదనం, పునరుత్పాదక ఇంధన సృష్టి నీటి సేకరణ వినూత్న మొక్కలు నాటడం మరియు నీటి నిర్వహణ పద్ధతులపై అసాధారణమైన కృషికి డెక్కన్ టోల్వేస్ లిమిటెడ్ గుర్తింపు పొందింది ఈ ప్రాజెక్ట్ అధిక నాణ్యత మౌలిక సదుపాయాలను అందించడంలో డీటీల్ యొక్క నిబద్ధతను మరియు సంక్లిష్ట ప్రాజెక్టులను నిర్వహించడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16( తెలంగాణ పత్రిక)ఝరాసంఘం గ్రామ రేషన్ డీలర్ కంటానం మల్లయ్య స్వామి కుమార్తె సంధ్య - ప్రణవ్ ల వివాహ వేడుక బుధవారం రోజున ఝరాసంఘం గ్రామంలో ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకీ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పార్టీ ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ కేతకీ ఆలయం చైర్మన్ రాజశేఖర్ పాటిల్ నర్సింహారెడ్డి ఎస్సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి నాగిరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్ అశ్విన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ ఝరాసంఘం మండలాల అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్ రాఘవేందర్ మాజీ యం పి టి సి హాఫీజ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి నథానేయల్ నర్సింహా యాదవ్ ఇమామ్ పటేల్ రాజు మరియు ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు - తహశీల్దార్ షేక్ కరీం



నార్సింగి ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నార్సింగి,నర్సంపల్లి,నర్సంపల్లి తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహశీల్దార్ షేక్ కరీం,ఎంపీడిఓ ఆనంద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తప్పనిసరిగా వడ్లు జాలి పట్టాలని,అలాగే 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం వేయాలని అంతకుమించి తూకం వేస్తే తమ దృష్టికి తీసుకువస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ మండల నాయకులు తెలిపారు.సన్న రకం వరికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని వచ్చే సీజన్లో రైతులందరూ సన్న రకం వరివేసి బోనస్ పొందాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ,ఏపిఎం అశోక్, సీసీలు శంకర్,సుల్తానా,కాంగ్రెస్ పిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్,మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,మత్స్యశాఖ ప్రెసిడెంట్ సుధాకర్,బాచి స్వామి, శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ నాయక్,ఆటో జానీ,జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబం పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు..!

### - సోనియా,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్ లకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నా - కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు-అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై కూర్చొని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్






హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల పై ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ కి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వయంగా కింద కూర్చొని నిరసనలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు మోడీ,బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు అనంతరం ధర్నాను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలని గుజరాత్ లో జరిగిన ఎఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతూ పెరుగుదల చూసి ఓర్వలేక అది నాయకత్వాన్ని ఈడి కేసుల పేరుతో చార్జిషీట్ ల పేరుతో ఇబ్బందులు పేడుతుందని మంత్రి బిజెపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశ స్వతంత్ర్యం కోసం పని చేసిందని దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కిపాల్పడకపోయేదా అని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారని దుయ్యబట్టారు.దేశం కోసం ప్రాణాలు అర్పించి రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్ లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో బిజెపి ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరాచడానికి వేధింపులకు గురి చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

చిన్న శంకరంపేట ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని శంకరంపేట. కేంద్రంతోపాటు గవలపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శంకరంపేట గవలపల్లి %జుఖుఎం% చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సన్నవరి ధాన్యానికి 500 బోనస్ ఇస్తామని వరి ధాన్యానికి ఏ గ్రేడ్ 23 20 బి గ్రేడ్ 2300 ధర కేటాయించిందని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని విద్య వైద్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. మెదక్ నియోజకవర్గంలోని రామయంపేట పట్టణ కేంద్రంలో నేషనల్ హైవే 44 ఆనుకొని 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ స్కూల్ కడుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి అంజిరెడ్డి వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మేడి నగేష్ మాది తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ వడ్ల శ్రీనివాస్ యాదవ రావు మేడి గణేష్. తదితరులు పాల్గొన్నారు



## హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయండి.!



హుస్నాబాద్ ప్రతినిధి, ఎప్రిల్ 16 (తెలంగాణ పత్రిక)సిద్దిపేట జిల్లా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గల హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని బుధవారం కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇంట్లో మర్యాదపూర్వకంగా బండి సంజయ్ కలిశారు.సైనిక్ స్కూల్ ఏర్పాటు వల్ల స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు నాయకత్వ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ సమైక్యత మరియు దేశభక్తి భావన పెంపొందుతుందనిసైనిక్ స్కూల్ ఏర్పాటుపై రక్షణశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేయడానికి ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించబడ్డ శుక్లవర్ధన్ రెడ్డి కి ఘనసన్మానం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ ఇటీవల స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ ల చేతుల మీదుగా పార్లమెంట్ ఇంచార్జ్ గా నియామక పత్రాన్ని అందుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంకటి శుక్లవర్ధన్ రెడ్డి కి శాలువకప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు రాజు సుభాష్ బి పాండు కాలేష్ మహేష్ అశోక్ రెడ్డి గంకటి మహిపాల్ రెడ్డి సి హెచ్ అశోక్ జి కిషోర్ జి మాస్ పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రేవల్లి నూతన ఎస్సై వి.రజిత




వనపర్తి జిల్లా ప్రతినిధి రేవల్లి ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక: బుధవారం రోజు రేవల్లి నూతన ఎస్సై, వి. రజిత. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వి.రజిత. జోగులాంబ గద్వాల్ జిల్లా డిసిఆర్బి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ రేవల్లికి బదిలీపై వచ్చారు. రేవల్లిలో ఎస్సైగా పనిచేసిన రాము వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

## వసతి గృహాలను పట్టించుకోరా?

ఇబ్రహీంపట్నం:బీసీ, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదు. ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో వెనుకబడిన, షెడ్యూల్డు కులాలకు చెందిన బాలుర, బాలికలకు వేర్వేరుగా సంక్షేమ వసతి గృహాలున్నాయి. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతిగృహాల్లో సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా నిర్మించడంతో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు విముఖత చూపడంతో చాలా చోట్ల ఖాళీలున్నాయి. వసతిగృహం పేరు: బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థుల సంఖ్య: 52 కిటికీలు, తలుపులు: అన్నింటికి ఉన్నాయి విద్యుత్తు వైర్లు, ఫ్యాన్లు, లైట్లు: సరిపడా ఉన్నాయి మరుగుదొడ్లు, స్నానపు గదులు: ఉన్నాయి ఇతర సమస్యలు: బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు మంచాలు, పరుపులు ఇవ్వక పోవడంతో నేల మీదనే నిద్రిస్తున్నారు. విద్యార్థులకు రాతపుస్తకాలు, స్టడీ మెటీరియల్, బెడ్షీట్, కార్పెట్, నాలుగు జతల దుస్తులు, ప్రభుత్వం ఇచ్చే రూ. 62 రాలేదు. మూడు మరుగుదొడ్లు, మూడు స్నానాల గదులున్నాయి ఈ ఏడాది ఇప్పటివరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు అందలేదు. ప్రస్తుతం ఉన్న వాటితోనే నెట్టుకోస్తున్నారు. అద్దె భవనంలో చిన్న గదులు ఉండటంతో వెంటిలేషన్ సౌకర్యం లేదు. ప్రభుత్వం స్పందించి బీసీ బాలుర వసతిగృహం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 3 స్నానాల గదులు, 2 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి అద్దె భవనంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహం ఇరుకు గదులతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది. పై అంతస్థులోని గదిలో ట్రంకు పెట్టెలు, పనికిరాని సామగ్రితో నింపారు. ఇప్పటి వరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు, దుస్తులు సరఫరా కాలేదు. ప్రభుత్వ పాఠశాల దూరంగా ఉండటంతో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరడంలేదని వార్డెన్ శ్రీకళ తెలిపారు. భోజనం చేసేందుకు ప్రత్యేక డైనింగ్ హాల్ లేకపోవడంతో ప్రభుత్వం నుంచి అందించిన టేబుళ్లు ఆరుబయటే వేయాల్సి వచ్చింది. రాత్రి వేళలో విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక గదిలేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. శుద్ధ జలాలు అందించేందుకు పరికరాలు అందించినప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో బయట నుంచి తీసుకొచ్చి అందిస్తున్నారు.

# రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

## మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు..



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక) నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలుతాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలిప్రణాళికాబద్ధంగా ఏసంగి ధాన్యం కొనుగోలు ఎమ్మెల్యే నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు శంకరంపేట, గవలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలనకొనసాగుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. బుధవారం శాసనసభ్యులు నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శంకరంపేట గవలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2024-25 వరి పంట కోనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వంహొ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 , సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పెద్దమందడి, మండలం మణిగిల్ల, జగత్పల్లి, అల్వాల, దొడగుంటపల్లి, చిన్నమందడి, వీరాయపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. తేమశాతం వచ్చిన అందరి రైతులతో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని గన్ని బ్యాగుల ఇబ్బందులు లేకుండా, కొలతలల్లో తేడా లేకుండా, ధాన్యం విక్రయించగా వచ్చిన మొత్తాలను సకాలంలో అన్నదాతల ఖాతాల్లో వేసేందుకు కావలసిన పత్రాల సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని, ధాన్య సేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాకవెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్యరెడ్డి, దొడగుంటపల్లి మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్, రాకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జానపద పరిశోధక బ్రహ్మ బిరుదురాజు రామరాజు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక):ఆచార్య బిరుదురాజు రామరాజు శతజయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి గజ్వేల్ తెలుగు విభాగం వారు బుధవారం ఆయన జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నికత్ అంజుమ్ మాట్లాడుతూ వరంగల్ దగ్గరి మారుమూల గ్రామం దేవునూర్ నుండి వచ్చిన బిరుదురాజు రామరాజు ఉర్దూ మీడియంలో చదువుకున్నప్పటికీ తెలుగుకు విశేష సేవలు అందించాలని, జాతీయ అధ్యాపకునిగా గుర్తింపు పొంది తెలుగు భాషా సాహిత్యాలకు విశేష సేవలు అందించారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్య పరిశోధనలో జానపద సాహిత్య పరిశోధనకు మార్గం వేసిన బిరుదురాజు రామరాజు ఎలాంటి ప్రయాణ వసతులు లేని రోజుల్లో ఊరూరా తిరిగి అపురూపమైన జానపదాలను సేకరించారని అన్నారు. తెలుగునాట ఆధ్యాత్మిక ప్రభావం చూపిన 300కు పైగా యోగుల చరిత్రను ఆంధ్ర యోగులు పేరుతో వెలువరించారని, సంస్కృత భాషా సాహిత్యాలకు తెలుగు వారు చేసిన సేవలు గురించి ఆంధ్ర కాంట్రిబ్యూషన్ టు సాంస్క్రిట్ లిటరేచర్ అనే గొప్ప పరిశోధన గ్రంథం రాశారని, వారి పీహెచ్డీ గ్రంథం తెలుగు జానపద గేయ సాహిత్యం నేటి పరిశోధకులు అందరికీ మార్గదర్శనం అయిందని తెలిపారు. 1952 లో రాష్ట్ర స్థాయిలో సివిల్ స్టాపర్ గా ఉన్నత ఉద్యోగం లభించినా, నాడు శాసనసభా పక్షాన ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ సూరారం ప్రతాపరెడ్డి సూచన మేరకు అధ్యాపకుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఆచార్యునిగా తెలుగు సంస్కృత భాషా సాహిత్యాలకు ఎనలేని సేవలు అందించిన ఆచారి బిరుదురాజు రామరాజు మార్గం అందరికీ అనుసరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ గణపతి రావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, తెలుగు సహాయ చార్యులు డాక్టర్ మహేందర్ ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన విగ్రహ ప్రతిష్టకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి 16 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డ్ లో శ్రీ శ్రీ శ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. శ్రీ శ్రీ శ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమరేశ్వర స్వామి అమ్మవారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రత్యేక పూజలు చేసి వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు అడిగిన వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు 3,50,000/-వేల రూపాయలు విరాళం అందజేసినందుకు గుడి కమిటీ సభ్యులు కాలనీవాసులు ప్రజలు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేకంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. తిరుమల మహేష్ విగ్రహ ప్రతిష్టకు లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య తిరుమల మహేష్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ స్థానిక నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్స్ బి.కృష్ణ, శ్యామ్ పాషా, పరుశు రాం నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఎన్ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలినివాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం :ప్రాజెక్టు సిడిపిఓ బాలేశ్వరి



వనపర్తి జిల్లా పెబ్బేరు16 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణ కేంద్రంలో బుధవారం రోజు పోషణ పక్వాడ ప్రోగ్రాం ప్రాజెక్టు లెవెల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ప్రాజెక్టు సీడీపీవో బాలీశ్వరి , ఎసీడీపీఓ ఝూన్సీ, సూపర్వైజర్ లక్ష్మినారాయనమ్మ,ఆసియా,శహీన్,హెల్త్ సూపర్వైజర్ నీలవేణి, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు 1000 రోజుల ప్రాముఖ్యత బాలింతలకు 6 నెలలవరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని, ఆ తరువాత అదనపు ఆహారం ఇవ్వాలి అని, స్థానికంగా అందుబాటులో ఉన్న ఆహారం ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు చిరుధాన్యాలు తృణధాన్యాలు తీసుకోవాలని, తీవ్ర లోపపోషణ లేకుండా సరైన సమయానికి పిల్లలకు ఆహారం ఇవ్వాలని, అవగాహన కల్పించడం.జరిగింది.

# రైతు సంక్షేమం అంటూ గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకిగా మారింది

## వరంగల్ సభకు సాదరణ స్థాయిలో కార్యకర్తలు తరలింపు-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



వెల్దుర్తి, ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక):రైతు సంక్షేమ అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే పూర్తిగా రైతు వ్యతిరేకి ప్రభుత్వం గా మారిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు బుధవారం సాయంత్రం వెల్దుర్తి మండలం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను వెల్దుర్తి కుకూనూర్, జలాల్ పూర్, అందుగులపల్లి ధర్మారం దామరంచ గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు అందించడంలో విఫలమైందని ఆమె మండిపడ్డారు అలాగే దాన్యం కొనుగోలు కేంద్రాలకు సకాలంలో గన్ని బ్యాగులు తోపాటు తార్పిండ్లు తోపాటు మౌలిక వసతులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు అలాగే గత సంవత్సరం కొన్ని కేంద్రాలలో గన్ని బ్యాగులు చిరిగినవి రావడంతో అటు రైతులకు నిర్వాహకులకు ఇబ్బంది పడడమే కాకుండా నష్టం వాటిలిందని ఆమె అన్నారు బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు సాధారణ స్థాయిలో కార్యకర్తలను తరలిస్తున్నామని ఆమె అన్నారు పార్టీ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు నియోజకవర్గానికి 3,000 మంది కార్యకర్తల చొప్పున ఈ సభకు తరలించడం జరుగుతుందని ఆమె అన్నారు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు లిమిటెడ్ స్థాయిలో కార్యకర్తలను తరలిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అనంతరెడ్డి తాసిల్దార్ కృష్ణ, వ్యవసాయ అధికారి ఝాన్సీ, మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, పార్టీ నాయకులు పడిగే నరసింహులు, మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, ఇంద్రారెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ మురళి, డైరెక్టర్లు రమేష్ చందర్, నర్సింలు, విన్నవరం శ్రీనివాస్ రెడ్డి బబ్బురి సత్యనారాయణ గౌడ్ చల్ల మహేష్ యాదవ్ మరియు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దుజి - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే దాన్యం అమ్ముకోవాలని బుదవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు.దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సీజన్ లో రైతులందరూ సన్న వడ్లు సాగు చేయాలని ప్రభుత్వం క్వింటాల్ కి 500 బోనస్ అందిస్తున్నారు.గ్రామ కార్యదర్శి మాధవి, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ లు మ్యాదరి స్వామి, సిఎలు రాజశేఖర్, మమత, నాయకులు కుంభాల శీను, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, కనుక రెడ్డి, రాజయ్య, సుమన్, స్వామి పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం నరేందర్ కుమార్ మరియు జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



పటాన్చెరు ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక): జిన్నారం మండల కేంద్రంలో మరియు ఊట్ల గ్రామాల్లో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలుస్తూ రైతులను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని రైతులందరూ ఈ వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ వైస్ ఎంపీపీ గంగు రమేష్. సీసీ సుజాత. బేబీ మేడం. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌ని రాజకీయాలకు ముడిపెట్టడం సరి కాదు

## - రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):ఈనెల 13 న దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదనీ బుదవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ విగ్రహ ఆవిష్కరణలో ర్యాలీ, అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే సమయంలో అంబేద్కర్ కి పూలమాలలు వేసే సందర్భంలో దుబ్బాక ఎమ్మెల్యే చేతిలో ఉన్న నీలి జెండాను విగ్రహం కింద ఉన్న దళిత వ్యక్తికి అందుకోమని చెప్పి కిందికి ఇవ్వడంతో ఆ వ్యక్తి పట్టుకోనందున జెండా కింద పడటం జరిగిందనీ దీనిని కొంతమంది రాజకీయాలకు ముడిపెడుతున్నారని పలు రాజకీయ పార్టీలు, పార్టీల నాయకులు రాజకీయాలకు ముడిపెట్టడం సరి కాదనీ అన్నారు. జెండా కిందకు అందజేసే క్రమంలో ప్రత్యక్ష సాక్షిగా నేనే రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ ఉన్నామని తెలిపారు.ఎమ్మెల్యే జండాను పడేస్తే అక్కడే ఖండించే వారిమనీ, రాజకీయాల పరంగా ఎన్ని ఉన్న విమర్శలు అంటే రాజకీయాల మట్టుకే ఉండాలన్నారు. ఇంతటితో ఈ ఘటనను ఆపాలన్నారు.

# అల్యూమినియం వైర్ల దొంగలను అరెస్టు చేసిన పోలీసులు సంగారెడ్డి జిల్లా ఎస్పీ



సంగారెడ్డి ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి మండలంలోని చుట్టుపక్కల నూతన వెంచర్లలో అల్యూమినియం వైర్ల దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సదాశివపేట సిసిఎస్ పోలీస్ సంయుక్త ఆపరేషన్ లో దొంగలను పట్టుకొని 2.02 లక్షల విలువైన 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీళ్లు చాలా రోజుల క్రితం నుంచి మాట వేసి ఉన్నారని వారి వద్ద నుండి సలహాలు తీసుకొని వారు చేసే రోజు ఎలా దొరుకుతారని ఆలోచనతో పోలీసులు పగడబందిగా పట్టుకోవడం జరిగినది. ఇలాంటి అప్పుడు ఈ దొంగలను సరైన మూట అనుకోవడమా అంతర్జిల్లా దొంగల ముఠాగా తేల్చడమా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. 9 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా యువకులు గాని యువతులుగాని ఎవరైనా దొంగతనాలు మానేసి పనులు చేసుకుని ప్రశాంత జీవితంలో బ్రతకాలని ఆయన సూచించారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి



చిన్న శంకరం పేట ఏప్రిల్16( తెలంగాణ పత్రిక) మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినటువంటి తుడుం లక్ష్మి కూతురు నవనీత పెళ్లి సందర్భంగా ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామ బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి గ్రామ నాయకుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ నాయకులు పెంటయ్య శివరాములు, సత్యనారాయణ, సిద్ది రాములు, రాములు,, కిష్టయ్య, శేఖర్, సురేష్, సుమన్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# పర్మిషన్ లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



**- టిఎస్ఎస్ఓ నాయకులు రమేష్ గౌడ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఏప్రిల్ 16,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ మండల కేంద్రంలో పర్మిషన్ లేకుండా భవన నిర్మాణం కాకుండా ఒక రూమును ముస్తాబు చేసి పిల్లల నుంచి లక్షల రూపాయలు డొనేషన్ తీసుకుంటున్న శివరాంపల్లి గౌతమ్ మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సామాజిక.స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రతినిధి రమేష్ గౌడ్ ఎంఈఓ కు ఫిర్యాదు చేయగ వెంటనే స్పందించి అక్కడికి ఎంఈఓ ఆఫీస్ సిబ్బందిని పంపించి స్కూల్ ని సీజ్ చేసారు. రాజేంద్రనగర్ మండల కేంద్రంలో కొన్ని స్కూల్లలో ముందర టెక్నో టాలెంట్. అనేటటువంటి పర్మిషన్ లేనటువంటి తోకలను తగిలించుకొని మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నాయి. మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలో బుక్కులు, పెన్నులు,దుస్తుల దందా జోరుగా జరుగుతుంది . దీనిపైన వెంటనే డీఈఓ స్పందించి టాక్స్ స్పోర్ట్స్ వేసి ప్రవేట్ స్కూల్ ను తనిఖీ చేసి వాటిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా టిఎస్ఎస్ఓ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం. నాయకులు ఆంజనేయులు, సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామంతపూర్ అయ్యప్ప స్వామి ఆలయానికి 1,00,116/- విరాళమిచ్చిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక )రామంతపూర్ గోకలే నగర్ లో పునర్నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి ( 1,00,116 ) రూపాయలు విరాళం ఇచ్చిన చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ,అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి 1,00,116 ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆలయ పునర్నిర్మానానికి ప్రతి ఒక్కరూ భాగ్యసములు కావాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు . కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ గంధం నాగేశ్వరరావు , దయాకర్ రెడ్డి, ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ



జగన్,బోసి పవన్ శ్యామ్, బంటీ గౌడ్ , ప్రధాన అర్చకులు కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు

# తలకొండపల్లి మండల్ లో " జై బాపు-జై భీమ్-జై సంవిదాన్" సౌమ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక ) తలకొండపల్లి మండలం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఎమ్మెల్యే ప్రెసిడెంట్ జెండా ఎగురవేసి ప్రారంభించారు తలకొండపల్లి మండల్ జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ ఇన్చార్జి ఏనుగు జగ్గారెడ్డి ఆమనగలు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి , కాసు శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి మండల్ లో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై "జై బాపు-జై భీమ్-జై సంవిధాన్" ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర వెంకటాపూర్ తండాలో ప్రారంభించి పెద్దూరుతండా, దేవుని పడకలు, పడకల్, లింగరావుపల్లి గ్రామాలలో జెండాలను ఆవిష్కరించి ప్రజా ప్రభుత్వ పథకాలను గడప గడప కు రాజ్యాంగంపై జరుగుతున్న



దాడిని వివరిస్తూ పడకల్ లో ధాన్యం సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసి ' ఎస్ చైర్మన్, ఏఎంసి డైరెక్టర్స్,తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు సీనియర్ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం మతోన్మాద చర్యలను మానుకోవాలి

శంషాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 16, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మండల కేంద్రంలో ఎల్టి హొటల్ లో ఏఐటియుసి సిఐటియు ముఖ్యనాయకత్వం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు%ఎ% రామస్వామి సిఐటియు జిల్లా కార్యదర్శి %వీ%.చంద్రమోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.కార్మిక వర్గం పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున మే 20 న సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమ్మె విజయవంతం కోసం ఏప్రిల్ 26న కాటేదాన్ లో కార్మిక సంఘాల జిల్లా సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో జాతీయ కార్మిక సంఘాల కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నర్రగిరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రామ్మోహన్,సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్,సిఐటియు మండల నాయకుడు జె సామిల్ తదితరులు పాల్గొన్నారు.

# పిజెఆర్ స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 16,(తెలంగాణ పత్రిక)హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోచందా నగర్ లోని పిజెఆర్ స్టేడియం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం చందా నగర్ స్టేడియంలో చలివేంద్రం ను హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులు తో పాటు స్టేడియం పరిసరాల ప్రాంతాలకు చెందిన ప్రజల దాహర్తి తీర్చేందుకు గత 10 సంవత్సారాలు గా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ తెలిపారు. అనంతరం స్టేడియం గేట్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తొపుగుండమహిపాల్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సిందికేరి రాజశేఖర్, శాంతి భూషన్ రెడ్డి, మారం ప్రసాద్ , శ్రీనివాస్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పల్ డిగ్రీ కళాశాలలో నాటక రంగ దినోత్సవం

**- కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా తెలుగు నాటక రంగ దినోత్సవం జరిగింది. సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. నవయుగ వైతాళికుడు.. గద్య తిక్కన, ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటామని సభాధ్యక్షులు వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ తెలిపారు. విద్యాత్మక విషయ సమన్వయ కర్త కె.గీత సర్వోత్తమ కళ అయిన నాటకం మొదలైన సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులు రాణించాలని కోరారు. తెలుగు విభాగాధిపతి జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ ఆధునికాంధ్ర సమాజ పితామహుడుగా, హేతువాదిగా, మొట్టమొదటి వితంతు వివాహం జరిపించిన వ్యక్తిగా, మొట్టమొదటి సహవిద్యా పాఠశాల స్థాపకుడుగా, తెలుగులో మొదటి స్వీయ చరిత్రకారులుగా,తెలుగులో తొలి




నవలాకారుడిగా, తెలుగులో తొలి ప్రహసనకర్తగా, తెలుగుకవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తిగా, విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయితగా యుగకర్తగా కందుకూరి వీరేశలింగం పంతులు కీర్తిపొందిన మహనీయుడు అన్నారు. తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్,

**-శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

**-మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక )**

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమానికి మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండల డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,మాజీ మంత్రులుహరీష్ రావు, శ్రీనివాస్ యాదవ్ సబితా ఇంద్రారెడ్డి మహమూద్ అలీ పద్మారావు గౌడ్ మల్లారెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ కుమార్ కి శుభాకాంక్షలు



తెలియచేశారుఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలో రూల్స్ కి విరుద్ధంగా వేసవి సెలవుల్లో ఎంసెట్ క్లాసులు

**-సెకండ్ ఇయర్ క్లాసులు నడుపుతూ విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న కళాశాలలు**

**-తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**-ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగోనీ శివకృష్ణ**




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):- ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలో రూల్స్ కి విరుద్ధంగా వేసవి సెలవుల్లో ఎంసెట్ క్లాసుల పేరుతో సెకండ్ ఇయర్ క్లాసులు నడుపుతూ విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న కళాశాలల పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగొనీ శివకృష్ణ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా వ్యాపారం చేస్తూ ర్యాంకుల కోసం శ్రీ చైతన్య,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ఎంసెట్ క్లాసుల పేరుతో రూల్స్ కి విరుద్ధంగా వేసవి సెలవుల్లో సెకండియర్ క్లాసులో నడుపుతూ ఆ అకాడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందే సిలబస్ కంప్లీట్ చేయాలని ఉద్దేశంతో విద్యార్థుల యొక్క మానసిక,శారీరిక స్థితిని దృష్టిలో ఉంచుకోకుండా సెలవుల్లో కూడా గంటల తరబడి క్లాసులు పేరిట మానసికంగా విద్యార్థులను హింసిస్తూ ఉన్నారని మండిపడ్డారు.క్లాసులు అటెండ్ కాకపోతే చదువులో వెనుకబడతారని భయాందోళనకు గురి చేస్తూ తల్లిదండ్రులను కూడా మభ్య పెట్టి విద్యార్థుల పట్ల కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు చలామణి అవుతుంది అని అన్నారు.అకాడమిక్ ఇయర్ ప్రారంభం నుండి విద్యార్థులకు వెసులుబాటు,విశ్రాంతి లేకుండా ఆదివారం,ఇతర హాలిడేస్ లో కూడా గంటల తరబడి క్లాసులు చెప్తూ విద్యార్థుల యొక్క మానసిక శారీరక స్థితి దెబ్బతినే విధంగా కార్పొరేట్ కళాశాలలో వైఖరి ఉన్నదని దీని కారణంగా విద్యార్థులు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు అనేక రకాల కళా నైపుణ్యాలు,వారి యొక్క హాబీస్ ను నెరవేర్చుకోవాలని అలవాటుతో ఉంటారని,వీటిని కారణంగా విద్యార్థులకు ఒత్తిడి నుంచి ఉపశమనం లభించి ఒక్క చదువు పైనే కాకుండా ఇతర కళా నైపుణ్యాల ద్వారా కూడా ఒక ఉన్నతమైన స్థానంలో ఉండే అవకాశం దక్కుతుందని,కానీ ఈ కార్పొరేట్ కళాశాలలో తీరు మాత్రం వీటన్నిటికీ విరుద్ధంగా వారి యొక్క వ్యవహార శైలి ఉందని అన్నారు.ఇటీవల చదువుతున్న విద్యార్థులు బలవంతంగా మాత్రమే చదువుతున్నారని కానీ ఇష్టంతో,ఆసక్తితో చదవడం లేదని ఇది ఒత్తిడికి గురి చేస్తూ బలవంతంగా వారి యొక్క స్వభావం కోసం ర్యాంకుల కోసం చెప్తున్నా బట్టి చదువులని అన్నారు.ఈ విధంగా బలవంతంగా విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకురావడంతో వారి సబ్జెక్టు పైన సరైన అవగాహన లేకపోవడం ఒకవైపు మానసికంగా శారీరకంగా ఒత్తిడి గురవడం కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేందుకు ప్రేరేపించే విధంగా కార్బేట్ కళాశాలలో తీరుతుందని అన్న ఈ విధంగా కార్పొరేట్ కళాశాలలో తీరు ఉందని విద్యార్థుల యొక్క ఇతర కళ నైపుణ్యాలను నేలను కాల రాస్తూ వారి యొక్క హక్కులను హరించే విధంగా విద్యార్థులు ఆత్మహత్యలకు దారి తీసేలా కళాశాల తీరుతుందని వేసవిలో ఉండవలసినటువంటి ఎటువంటి సరైన వసతులు లేకుండా కళాశాలలో నడుపుతూ విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలపై అధికారులు స్పందించి వెంటనే ఆ యొక్క కళాశాలపై ఇన్స్పెక్షన్ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నాయకులు ఈడీ కార్యాలయం ముందు నిరసన, ధర్నా లో పాల్గొనాలి

**- ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక )టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ.డీ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం బిజెపి, నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ 17వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ



మహేష్ కుమార్ గౌడ్,నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు ,అనుబంధ సంస్థల అధ్యక్షులు యువజన విభాగం, మహిళా విభాగం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వద్దకుల పరమేశ్వర్ రెడ్డి కోరారు,

# గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఏప్రిల్ 16, ( తెలంగాణ పత్రిక )శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో భాగంగాహాగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, తో కలిసిహాముఖ్య అతిధిగా పాల్గొని క్రికెట్ అకాడమీ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,కార్యక్రమంలో భాగంగాహా సాయిబాబా, క్రికెట్ ఆడడం జరిగింది సాయిబాబా,మాట్లాడుతూ క్రీడలకు తల్లితండ్రులు బాల్యం నుండే పిల్లలను ప్రోత్సాహించాలని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరం అని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొహమ్మద్ తౌఫిక్,అర్జున్ మరియు దారుగుపల్లి నరేష్ శ్యామ్లెట్ పాండు,సలావుద్దీన్,సంజీవ తదితరులు

# రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక ) రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2025 క్యాలెండర్ను రాచకొండ పోలీస్ కమిషనర్ %డ% ఆర్పిసిసిఎస్ అధ్యక్షుడు సుధీర్ బాబు, ఐపీస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్ పీసీసీస్ కు సంబంధించిన ఆర్థిక



సంవత్సరం 2024%-%25 ఆడిట్ను త్వరితగతిన ప్రారంభించి, సభ్యులకు త్రిఫ్ట్ పైన వడ్డీ, షేర్లపై డివిడెండ్ త్వరలో అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ ( అడిషనల్ డీసీపీ, అడ్మిన్), ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్లు శ్రీ సంగి వలరాజు, రవీందర్ రెడ్డి, సువర్ణ, మరియు లక్ష్మీ ప్రసన్న సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంను శాలువతో సన్మానించిన మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 16.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను బుధవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వీణవంక మండలం లో రైతు సోదరుల సౌకర్యర్థం సబ్ మార్కెట్ యార్డ్ మంజూరు తో పాటు నిధుల మంజూరు చేయవలసిందిగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను కోరారు స్పందించిన చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ.. వీణవంక మండలలో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం పాటు నిధుల విషయమై రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ల



దృష్టికి తీసుకువెళ్లి సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణంతోపాటు నిధుల మంజూరుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వీణవంక మండలంలో రైతు సోదరులు మార్కెట్ కు పత్తి, మక్కలు, వరి ధన్యలు తీస్కోనీ వచ్చి అమ్ము కోవాలని వారు కోరారు.

# భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా లింగంపేట్ మండలం ఎంపిక

**- ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్**

కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి రెవిన్యూ సదస్సు లింగం పేట్ పైలెట్ మండలంగా ప్రభుత్వం ఎంచుకుంది అందులో భాగంగా ఈ నెల 17 నుండి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు రెవిన్యూ అధికారులు సిబ్బందితో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పోతేపల్లి, బోనాల గ్రామాల్లో, 19 న బాయంపల్లి, కన్నాపూర్, 21 న పెరుమాళ్ళ, పోలకంపేట, 22 న ఎల్లారం, మెంగారం, 23 న రాంపూర్, జల్దిపల్లె, 24 న బాణాపూర్, కోర్పోలే, లింగంపల్లె , 25న భవానీపేట్, మంబాజీపేట, లింగం పేట్, 26 న కంచమహల్, కొండాపూర్, 28న నల్లమడుగు, నగరం, షేట్పల్లె సంగారెడ్డి, 30 న షేట్పల్లె, మోతె గ్రామాల్లో సదస్సులు



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులలో యు.సురేష్ తహసీల్దార్ బృందం, ఎల్. చరణ్ సింగ్, నాయబ్ తహసీల్దార్ బృందం, రాజేశ్వర్ నాయబ్ తహసీల్దార్ బృందం లలో వారి సిబ్బందితో ఆయా గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ప్రజలు , రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# పరిపాటిని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 16.ఇటీవల అమెరికాలో అనారోగ్య కారణాలతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె హర్షిత అకాల మరణం చెందగా, మంగళవారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీందర్ రెడ్డి ని వ్యక్తిగతంగా కలిసి పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.పరిపాటి రవీందర్ రెడ్డి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ%ొ%హర్షిత ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నామన్నారు.



# 27న బి ఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏప్రిల్ 27 న చలో వరంగల్రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు గంధ్ర మధుసూదన్ రావు అన్నారు.మండల కేంద్రంలోని పెటిక సంఘంలో పార్టీ ఆధ్వర్యంలో సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికార వ్యామోహంతో ఎన్నో హామీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందనితెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్తి అసహనంతో ఉన్నారని...... ప్రజలందరూ కూడా మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కుంచాల శేఖర్, ముత్యంపేట్ సింగిల్ విండో ఛైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్,మాజీ ఎంపీపీ కానుగంటి శారదా



నాగరాజు,మాజీ ఎంపీటీసీ సభ్యులు కడారి రమేష్,మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్,స్థానిక పట్టణ అధ్యక్షులు బొరెడ్డి కిషన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల పట్టణ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎత్తోండ సహకార సంఘానికి తాళం వేసిన రైతులు

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16.కోటగిరి మండలంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ఎత్తోండ సహకార సంఘంలో గన్ని సంచులు సంఘ సిబ్బంది సన్న చిన్న కారు రైతులకు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సహకార సంఘానికి తాళం వేశారు. ధాన్యం కాటా ఇష్టారాజ్యముగా చేస్తున్నారని మండి పడ్డారు. సహకార సంఘం ముందు ధర్నా చేస్తూ సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కాట చేయాలని రైతులు డిమాండ్ చేశారు.



# అంచనూర్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కామారెడ్డి ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఐకెపి సమాఖ్య ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం స్థానిక ఎమ్మార్వో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుకు మద్దతు ధర కల్పించుటకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈ కేంద్రాలను రైతులు ధాన్యాన్ని విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఐకెపి ఎపిఎం సమాఖ్య అధ్యక్షురాలు మాజీ జడ్పిటిసి తిరుమలగౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ



లక్ష్మణ్ గ్రామ పెద్దలు వ్యవసాయదారులు మహిళలు పాల్గొన్నారు

# లింగంపేట మండలంలో 17 నుండి 30 వరకు భూభారతి సదస్సులు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా లోని లింగం పేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి రెవిన్యూ సదస్సులు ఈ నెల 17 నుండి 30 వరకు 23 రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రెవిన్యూ, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల.మేరకు లింగం పేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద రెవిన్యూ సదస్సులు రేపటి(నేటి) నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులలో ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఆయా అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అందుకు నిర్ణీత ప్రొఫార్మా లో వివరాలు అందజేయవలసి ఉంటుందని, అట్టి సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేయడం జరుగుతుందని, ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డు లను పరిశీలించి



తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి విధి విధానాలను కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారిణి నికిత, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, లింగంపేట్ తహసీల్దార్ సురేష్, ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రాజేందర్,ఇతర రెవిన్యూ, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ అద్దె గదుల వేలం పాట

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 16 :- ఇచ్చోడా గ్రామపంచయతి పరిదిలోని గ్రామపంచాయతి అద్దె దుకాణ గదులు (6) 1 సంవత్సరం అద్దెకు ఇచ్చుటకు తేది: 17-04-2025, రోజున మద్యాహ్నం 02:00 గంటలకు గ్రామపంచాయతి కార్యాలయములో గ్రామపంచయతి ప్రత్యేకాధికారి కె. లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో షెడ్యూలు తెగల కులానికి సంభందించిన ఇచ్చోడ స్థానికులు మాత్రమే, వేలంలో పాల్గొనుటకు అర్హులని తెలిపారు.కావున ఆసక్తిగలవారు ఈ దిగువ తెలిపిన షరతులకు లోబడి వేలంలో పాల్గొనగాలరని తెలిపారు. వేలంలో పాల్గొనువారు గ్రామపంచయతికి ఎలాంటి బకాయిలు ఉండరాదని,గత వేలంలో బకయి బడ్డవారు వలంలో పాల్గొనరాదని అన్నారు. వేలంలో షెడ్యుల్డ్ తెగలకు చెందిన ఇచ్చోడ




స్థానికులు మాత్రమే అర్హులని,వేలంలో పాల్గొనుటకు వారు అద్దెగదు లకు ధరావతు రూపాయలు 75000/-అక్షరాల డెభై ఐదు వేలు మాత్రమే, డి.డి (డిమాండ్ డ్రాఫ్టు) ద్వార చెల్లించవలెనని తెలిపారు.

# విద్యార్థులపై విష ప్రయోగం..

**- ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘటన**

**- వంటమనిషి అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం**

**- ప్రభుత్వ పాఠశాల వంట గదిలో పురుగుల మందు కలిపిన వ్యక్తి అరెస్టు. ఎస్పీ అఖిల్ మహాజన్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 16 :ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామం నందు ప్రాథమిక పాఠశాల లో ఆది సోమవారాలు సెలవు ఉండడంతో పాఠశాల పూర్తిగా మూసి వేయబడి ఉంది. మంగళవారం ఉదయం పాఠశాల భవనంలోని వంటగది తాళం పగలగొట్టబడి ఉండడంతో అందులో ఒక పాత్ర నందు బకెట్ నందు తెలుపు వర్ణంతో నీరు ఉండడం అదేవిధంగా వంటగది సామాగ్రికి విజిల్స్ కి ఆ అనుమానిత కలుషిత నీరు ఉండటంతో అనుమానం వచ్చిన టీచర్ ప్రతిభ సర్పంచిని, స్థానిక పెద్దలను విచారించగా అది పురుగుల మందు అని తేలడంతో టీచర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు విచారణ చేపట్టి అనుమానితుని అరెస్టు చేయడం జరిగింది. అనుమానితుడైన సోయం కిస్టు ధర్మపురి గ్రామం గోండు గూడ నివాసి ని విచారించగా తానే తన సోదరుడి ఇల్లు నిర్మల్ నుండి పురుగుల మందు తీసుకొని వచ్చి పాఠశాల వంటగది తాళాన్ని పగలగొట్టి ఇట్టి చర్యను చేపట్టినట్టు ఒప్పుకున్నాడని తెలియజేశారు. సోయం కిస్టు కుటుంబ కలహాల కారణంగా మానసికంగా ఆందోళనతో నిరాశతో ఉన్న విషయాన్ని



తెలుసుకోవడం జరిగింది.ఇంట్లో వారి పై కోపం తో, ఇంటి నుండి బయటకు పంపకుండా పనికి పంపకుండా ఉ ఒడడంవల్ల ఇలాంటి చర్యలకు చేపట్టినట్టు తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన నందు పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని, ఘటనపై ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ భీమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.

# ఈనెల 18 నుండి జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**- మంత్రిని కలిసి మద్దతుధర విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్**

**- తక్షణ ఆదేశాలు జారీచేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:- ముధోల్ నియోజకవర్గంలో జొన్న పంట ఎక్కువ గా సాగవు తున్న తరుణంలో రైతులకు మద్దతుధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఎమ్మెల్యే రామారావు పటేల్ హైదరాబాదులో కలిశారు. దాంతోపాటు కొనుగోలు పరిమితిని పెంచాలని కోరారు. ఎమ్మెల్యే కలిసిన వెంటనే స్పందించిన మంత్రి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఎకరానికి కొనుగోలు పరిమితిని పెంచాలని కోరగా



ఎకరానికి 14 క్వింటాళ్ల లను కొనుగోలు చేయనున్నారు. రైతుల సౌలభ్యం కోసం మరింత పెంచాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గానికి సంబంధించిన పలుఅంశాలపై మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్ కు, ముఖ్యమంత్రికి, జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:- నిర్మల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని సోన్ వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను బుధవారం ఉదయం ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్



పోస్ట్ ద్వారా వసూలైన సెస్ వివరాలు పరిశీలించారు. చెక్ పోస్ట్ లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని అలసత్వం వహించవద్దని సూచించారు.

## పాఠాలు నేర్వమా

అనకాపల్లి జిల్లా కైలాసపట్నం శివార్లలోని బాణసంచా పరిశ్రమలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడం దిగ్భ్రాంతికరం. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్ర గాయాలపాలైనారు. మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడం, గాయపడిన వారు పూర్తిగా కోలుకునేంత వరకు ఉచితంగా ఉన్నతస్థాయి వైద్యసేవలు అందించడంతో పాటు, నష్టపరిహారం, ఇతరత్రా ఆర్థిక సాయాన్ని అందించడం ప్రభుత్వాల కనీస, తక్షణ బాధ్యత. భవిష్యత్తులో ఇటువంటి ఘోరాలు జరగకుండా చూడటం కూడా ప్రభుత్వాల కర్తవ్యం. ఈ దిశలో అవసరమైన చట్టాలను, నిబంధనలను రూపొందించి, క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం వాటిని అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత నూటికి నూరుశాతం పాలకులదే! అయితే, ఆ దిశలో క్షేత్రస్థాయిలో కృషి జరుగుతోందా? గతంలో జరిగిన దుర్ఘటనల నుండి పాఠాలు నేరుస్తున్నామా అన్నదే అసలు ప్రశ్న! ఇటీవల కాలంలో ప్రతి సందర్భానికీ బాణసంచా కాల్చడమన్నది అలవాటుగా మారుతోంది. దానికి తగ్గట్టే బాణసంచా తయారీ పరిశ్రమ విస్తరణ కూడా పెరుగుతోంది. తాజాగా ప్రమాదం జరిగిన కైలాసపట్నం ప్రాంతం ఆంధ్రప్రదేశ్ శివకాశిగా స్థానికంగా ప్రసిద్ధి! మరి, ఆ స్థాయిలో నిఘా ఉంటోందా? ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రతలైనా ఉంటున్నాయా? యంత్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? మందుగుండు సామాగ్రిని గ్రైండింగ్ చేస్తున్న సమయంలో 'స్పార్క్' రావడంతో ఈ ఘోరం జరిగిందని చెబుతున్నారు. బాణాసంచా తయారీ కేంద్రంలో నిప్పురవ్వలు చెలరేగడమేమిటి? అసలా పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఈ తరహా దుస్థితి ప్రమాదం జరిగిన యూనిట్‌లో మాత్రమే ఉందా? మిగిలిన యూనిట్లు కూడా ప్రమాద కూపాలేనా? అసలు రాష్ట్రంలో ఎన్ని బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి? ఎందరు కార్మికులు పనిచేస్తున్నారు? వారి భద్రత కోసం చేపడుతున్న, చేపట్టాల్సిన చర్యలేమిటి? 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మోడ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై కూడా దృష్టి సారించాల్సి ఉంది. ఇటీవల కాలంలో వివిధ రకాల పరిశ్రమలు, గోడౌన్లు, చివరకు ఆస్పత్రుల్లో కూడా ఘోర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందారు. మరో 21మందిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అతికష్టంమీద కాపాడగలిగాయి. సెల్లార్లో అక్రమంగా రసాయనాలు నిల్వచేయడమే కారణమని అధికారులు అప్పట్లో తేల్చారు. అయితే, తీసుకున్న చర్యలు నామమాత్రమే! 2023లో బెంగళూరు నగరం, పరిసర ప్రాంతాల్లోనే 7వేలకు పైగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతకు ముందుటి సంవత్సరంతో పోలిస్తే 15శాతానికన్నా అధికంగా ప్రమాదాలు జరిగినట్లు తేల్చారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 2023లో 16,500 అగ్నిప్రమాదాలు జరగగా 82 మంది ప్రాణాలు కోల్పోయారు. ముంబాయి, చెన్నై నగరాల్లో కూడా అత్యధిక ప్రమాదాలే చోటుచేసుకున్నాయి. వీటిలో జనావాస ప్రాంతాల్లో నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లే కారణమని అగ్నిమాపకశాఖ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో పేర్కొన్నారు. పెరుగుతున్న నగరీకరణతో పాటు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదారవాద ఆర్థికవిధానాలు పేదల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయనడానికి ఆ నివేదికలే సాక్ష్యం. గత ఏడాది ఆగస్టు 22వ తేదీన పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకున్న ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ ప్రాంతాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే 2019వ సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల కాలంలో 119 పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయని, 120 మంది చనిపోయారని చెప్పారు. కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తీరాలని ఆ సందర్భంగా యాజమాన్యాలను ఆయన ఆదేశించారు. అయితే, ఆ దిశలో పురోగతి శూన్యం! స్వయంగా ముఖ్యమంత్రి అట్టహాసంగా విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047లోగానీ, దానికి అనుబంధంగా విడుదల చేసిన వివిధ పాలసీల్లోగాని కార్మికుల భద్రత, సంక్షేమం గురించి ఒక్క ముక్క కూడా లేకపోవడం బాబు ప్రభుత్వం గత ప్రమాదాల నుండి పాఠాలు నేర్వలేదనడానికి నిదర్శనం. అనకాపల్లి జిల్లా కైలాసపట్నం శివార్లలోని బాణసంచా పరిశ్రమలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడం దిగ్భ్రాంతికరం. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్ర గాయాలపాలైనారు. మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడం, గాయపడిన వారు పూర్తిగా కోలుకునేంత వరకు ఉచితంగా ఉన్నతస్థాయి వైద్యసేవలు అందించడంతో పాటు, నష్టపరిహారం, ఇతరత్రా ఆర్థిక సాయాన్ని అందించడం ప్రభుత్వాల కనీస, తక్షణ బాధ్యత. భవిష్యత్తులో ఇటువంటి ఘోరాలు జరగకుండా చూడటం కూడా ప్రభుత్వాల కర్తవ్యం. ఈ దిశలో అవసరమైన చట్టాలను, నిబంధనలను రూపొందించి, క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం వాటిని అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత నూటికి నూరుశాతం పాలకులదే! అయితే, ఆ దిశలో క్షేత్రస్థాయిలో కృషి జరుగుతోందా? గతంలో జరిగిన దుర్ఘటనల నుండి పాఠాలు నేరుస్తున్నామా అన్నదే అసలు ప్రశ్న! ఇటీవల కాలంలో ప్రతి సందర్భానికీ బాణసంచా కాల్చడమన్నది అలవాటుగా మారుతోంది. దానికి తగ్గట్టే బాణసంచా తయారీ పరిశ్రమ విస్తరణ కూడా పెరుగుతోంది. తాజాగా ప్రమాదం జరిగిన కైలాసపట్నం ప్రాంతం ఆంధ్రప్రదేశ్ శివకాశిగా స్థానికంగా ప్రసిద్ధి! మరి, ఆ స్థాయిలో నిఘా ఉంటోందా? ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రతలైనా ఉంటున్నాయా? యంత్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? మందుగుండు సామాగ్రిని గ్రైండింగ్ చేస్తున్న సమయంలో 'స్పార్క్' రావడంతో ఈ ఘోరం జరిగిందని చెబుతున్నారు. బాణాసంచా తయారీ కేంద్రంలో నిప్పురవ్వలు చెలరేగడమేమిటి? అసలా పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఈ తరహా దుస్థితి ప్రమాదం జరిగిన యూనిట్‌లో మాత్రమే ఉందా? మిగిలిన యూనిట్లు కూడా ప్రమాద కూపాలేనా? అసలు రాష్ట్రంలో ఎన్ని బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి? ఎందరు కార్మికులు పనిచేస్తున్నారు? వారి భద్రత కోసం చేపడుతున్న, చేపట్టాల్సిన చర్యలేమిటి? 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మోడ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై కూడా దృష్టి సారించాల్సి ఉంది. ఇటీవల కాలంలో వివిధ రకాల పరిశ్రమలు, గోడౌన్లు, చివరకు ఆస్పత్రుల్లో కూడా ఘోర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందారు. మరో 21మందిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మార్కెట్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయండి





### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:- బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ, వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై ఆమె సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్కెట్ వివరాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆమె మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొలి దశలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మార్కెట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల మార్కెట్ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హతలు, జిఓ కి సంబంధించిన వివరాలపై ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులకు అవగాహన కల్పించేందుకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగు నీటి సమస్యలు ఉన్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించాలని, బోరు బావులు, చేతిపంపులు చెడిపోతే వెంటనే మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అవసరమైన గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలన్నారు. భూగర్భజలాల లభ్యత తక్కువగా ఉన్న మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ పనులు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకే నిర్వహించాలని, పనుల ప్రదేశాల్లో త్రాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ పొట్లాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని 117 ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ నిధుల ద్వారా 228 మరుగుదొడ్లను మంజూరు చేశామని, వాటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మండల కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు అవసరమైతే తగిన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సందీప్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:- ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపెన్ పదవ తరగతి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓపెన్ పదవ తరగతికి 697 మంది, ఓపెన్ ఇంటర్‌కు 511 మంది విద్యార్థులు హాజరవనున్నారని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు అయిదు నిమిషాల ఆలస్యానికి అనుమతించాలన్నారు. అయితే సిబ్బంది, విద్యార్థులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా సమయంలో భద్రతా ఏర్పాట్లు ఖచ్చితంగా ఉండాలన్నారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా నిరవధికంగా ఉండేలా చూడాలని, పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. బెంచీలు, బల్లలు సరైనస్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఈఓ పి. రామారావు, ఎసిజిఈ పరమేశ్వర్, డిఎంహెచ్ఓ రాజేందర్, సిడిపివో నాగమణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పురుగుల మందు తాగి ఒకరి మృతి

బోథ్, ఏప్రిల్ 16,తెలంగాణ పత్రికసోనాల మండలంలోని పార్డి (బి) సంపత్ నాయక్ తాండ లో నివసిస్తున్న దేవిదాస్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాదవ్ దేవదాస్ అనే వ్యక్తి వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు అతనికి జాదవ్ సుమన్ భాయి ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై విపరీతంగా తాగుతున్నాడని ఇంట్లో వారు ఎంత నచ్చజెప్పినా మద్యం మానలేకపోయాడని, మద్యానికి బానిసై మానసికంగా కృంగిపోయి మంగళవారం మద్యం మత్తులో పురుగుల మందు తాగడని అన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే బోత్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా



చికిత్స పొందుతూ బుధవారం. మరణించాడు అని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు

## ఈడి అక్రమ కేసులకు నిరసనగా

మందమర్రి టౌన్ ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక ) సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల పై ఈడి అక్రమ కేసుల నిరసనగా మందమర్రి మార్కెట్ అంబేద్కర్ విగ్రహం ముందు రాస్తారోకో చేసి అనంతరం మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానం ఆదేశాల మేరకు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం మందమర్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



## స్మార్ట్ మీటర్లతో ప్రజలకు భారం

రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించాలంటే వినియోగదారుని అనుమతి కావాలి. అయితే అందుకు భిన్నంగా కరెంటు వాళ్లమని చెప్పుకుని షాపుల వద్దకు వెళ్తున్నారు. మీటరు మారుస్తున్నామని చెప్పి ప్రస్తుతం ఉన్న మీటరును తొలగించి దాని స్థానంలో స్మార్ట్ మీటరు బిగించి వెళ్ళిపోతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించినవారు అదానీ మనుషులని, ఆ స్మార్ట్ మీటర్లు అదానీ కంపెనీకి చెందినవన్న విషయాలు వారికి తెలియదు. ఇది విద్యుత్ వినియోగదారులను మోసగించటమే. స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందివనేనని భ్రమింపచేయటం కోసం మీటరు పైన రక్షణగా బిగించే ప్లాస్టిక్ షీల్డ్ మీద తమ పంపిణీ సంస్థ పేరు ముద్రించుకుంటున్నారు. ఉదాహరణకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ అని, ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎస్.పి.డి.సి.ఎల్ అని ముద్రిస్తున్నారు. నిజానికి ఈ స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థకు చెందినవి కావు. అవి అదానీ కంపెనీవి. ఈ మీటర్లను విద్యుత్ పంపిణీ సంస్థలు కొనలేదు. డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి పద్ధతి కింద అదానీకి అప్పజెప్పారు. ఈ పద్ధతి కింద వారే ఈ స్మార్ట్

# భారతీయ రైతును రక్షించేదెవరు?

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు-విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా- రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది. అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న-చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణా మాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. ఈ పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం